సూర్య
18 వ వసంతంలోకి
అన్నమయ్య
శుక్రవారం 28 మార్చి 2025 : పేజీలు 8

## పోలిలో తవ్వకాలకు అడ్డుకట్ట... హిటాచీ,ట్రాక్టర్లు సీజ్



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గం పరిధిలోని పోలి రెవిన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 831 గత కొంతకాలంగా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న తవ్వకాలకు పోలీస్ మరియు రెవెన్యూ అధికారులు అడ్డుకట్ట వేశారు. గురువారం పక్కా సమాచారంతో కొండను తవ్వుతున్న ఒక హిటాచి, మూడు ట్రాక్టర్లను మన్నూరు పోలీసులు స్వాధీనం చేసుకోని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ పీర్ మున్నీ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకొని సీట్ చేసి, సబ్ కలెక్టర్ కు నివేదిక అందజేశామని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని ఆమె తెలియజేశారు.



## గంగమ్మతల్లి సన్నిధిలో చమర్తి

- ఒంటిమిట్టలో ఘన స్వాగతం,,
- అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి,,,
- ఒంటిమిట్ట అభివృద్ధి కి కలిసి నడుద్దాం,,,
- రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు జగన్మోహన్ రాజు

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** నడివీధి గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని,అందరి దేవుళ్ళ చల్లని చూపులతో ఒంటిమిట్ట అభివృద్ధికి కలిసి నడుద్దాం అని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు తెలియజేశారు. మిగతా 2లో



## ఆయన ఆదేశాలు.. అధికారులు జీ హుజూర్




-సబ్ డివిజన్ లేకున్నా సర్వేకి వెళ్లాల్సిందే,,,

-రికార్డులు లేకున్న మన వాడు అయితే చెయ్యాల్సిందే,,,

-పేదలకు లేని న్యాయం, పెద్దలకు దాసోహం,,,,

-ఓబులవారిపల్లిలో అధికారులపై ఒత్తిళ్లు,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఎక్కడైనా అధికారులు తప్పు చేస్తూ ఉంటే నాయకులు ప్రజల పక్షాన నిలబడి అధికారులను తప్పు చేయకుండా న్యాయం చేసేలా వ్యవహరించాలి. మరి నాయకులే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించమని, తమకు కావలసిన వారికి సహకరించమని చెబితే మరి అధికారులు ఏం చేయాలి. అధికారం, బలగం పుష్కలంగా ఉన్న నాయకుల మాటలు వినాల్సిందేగా. అదే ఓబులవారిపల్లి మండలంలో చోటు చేసుకుంది. పెద్దఓరంపాడు రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 2202 లో వందల ఎకరాల ప్రభుత్వ భూమి కలదు. అయితే ప్రభుత్వ భూములను ఎలా ఖా చేయాలో తెలిసిన కొంతమంది గతంలో కొంతమంది తాహసిల్దార్‌ల ధన దాహాన్ని అడ్డుపెట్టుకొని ఆన్లైన్లో ప్రభుత్వ భూములకు మిగతా 2లో

**ఆయన ఆదేశిస్తారు, అధికారులు జి హుజూర్ అనాల్సిందే. ఒకవేళ అనలేదనుకో ప్రభుత్వం మా చెప్పు చేతల్లో ఉంది నీపై చర్యలు తీసుకోవడమే కాకుండా నిన్ను ఎక్కడికైనా ట్రాన్స్ఫర్ చేపిస్తామని అధికారులపై ఒత్తిడి తెచ్చి మరి నిబంధనలకు విరుద్ధంగా తమ వారికి ప్రభుత్వ భూములను ధార దత్తం చేసేందుకు కొందరు నాయకులు అధికారులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.**

## ఎస్సీ కార్పొరేషన్ స్థలాల్లో ఆక్రమణలను తొలగిస్తాం

### -ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** రాజంపేట మండలం రాజంపేట సమీపంలోని తాళ్లపాక రెవెన్యూ గ్రామంలో 1171 సర్వే నెంబర్‌లోని ఎస్సీ కార్పొరేషన్‌కి సంబంధించిన జెడ్‌హెచ్‌డిసి పది ఎకరాల స్థలాలలో ఎటువంటి అక్రమ మిగతా 2లో



## పార్టీ జెండా మోసిన కార్యకర్తకు అవమానాలా..

-కండువా మారిస్తే టిడిపి అయిపోతారా,,

-30 ఏళ్లుగా పార్టీ కి సేవ చేస్తే మా ప్రత్యర్థులకు అందలమా,,,

-అవమానాలు భరించడం కంటే పార్టీ కి పదవులకు రాజీనామా చెయ్యడమే ఉత్తమం,,,

-వైసిపి నుండి వచ్చిన వారికి టీడీపీ వారి బాధలు ఏమి తెలుస్తాయి,,,

-గెలిచిన వారు వైసీపీ నా టిడిపి నా,,,

-ఎంపీపీ వైసీపీ నే, ఈరోజు ఎన్నుకున్న వైస్ ఎంపీపీ కూడా వైసిపి నే,,

-అవమానాలు భరించలేకున్నా,,

-త్వరలోనే నా పదవులకు రాజీనామా చేస్తా,,,,

-టిడిపి నాయకులు కార్యకర్తలు మనోభావాలతో ఆడుకుంటున్నారు,,

-రాష్ట్ర టిడిపి వాల్మీకి సాధికారిక కమిటీ కార్యదర్శి వెంకటరమణ



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** గత 30 సంవత్సరాల నుంచి ఒంటిమిట్ట మండల కార్యకర్తలను నాయకులను ఒకే తాటిపై ప్రయాణింప చేసి అహర్నిశలు పార్టీ కోసం శక్తి వంచన లేకుండా కృషిచేసి ఇతర పార్టీల్లో అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని లెక్కచేయకుండా ఇన్ని సంవత్సరాల నుంచి పార్టీ జెండా మోసిన కార్యకర్తకు అవమానం జరగడం పై రాష్ట్ర టిడిపి వాల్మీకి సాధికారిక కమిటీ కార్యదర్శి, మరియు ఒంటిమిట్ట మండల యూనిట్ ఇంచార్జ్, మరియు రాజంపేట తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మీనుగ. వెంకటరమణ ఆవేదన వ్యక్తంచేస్తూ గురువారం పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఎన్ని కష్టాలు వచ్చినా సమస్యలు వచ్చిన పార్టీని నమ్ముకొని జెండాను మోస్తూ కష్టపడే కార్యకర్తకు గుర్తింపు లేకపోవడం, అవమానం జరగడం చాలా దురదృష్టకరమన్నారు. ప్రధాన విషయానికొస్తే గురువారం ఒంటిమిట్ట వైస్ ఎంపీపీ మిగతా 2లో





# ఉగాది, రంజాన్ పండుగలు ఆనందంగా జరుపుకోండి

**-అన్నదమ్ముల పండుగలు కలిసిమెలసి నిర్వహించండి**

**-పీస్ కమిటీ మీటింగ్ లో హిందూ ముస్లింలకు సూచించిన ఏ ఎస్ పి మనోజ్ రామ్ నాథ్ హెగ్డే**

**రాజంపేట, మేజర్ న్యూస్:** ఉగాది రంజాన్ పండుగలను అన్నదమ్ములు లా కలిసి మెలసి హిందూ ముస్లిం లు శాంతియుతం గా జరుపుకోవాలని ఏఎస్పి మనోజ్ రామ్ నాథ్ హెగ్డే సూచించారు. గురువారం మనోజ్ రాంనాథ్ హెగ్డే ఆధ్వర్యంలో జరిగిన శాంతికమిటీ సమావేశంలో పట్టణ హిందూ ముస్లింలు పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రంజాన్ పండుగ మరియు గంగమ్మ జాతరల ను పురస్కరించుకుని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుకకుండా పరస్పరం మతసామరస్యంతో జరుపుకోవాలని సూచించారు,పట్టణ సీఐ రాజా మరియు మన్నూరు సీఐ కుళాయప్ప మాట్లాడుతూ ఈరోజు బడీరాత్ సందర్భంగా పిల్లలను రాత్రి 11 తర్వాత బయటకు పంపవద్దని తల్లిదండ్రులకు మరియు మసీదు కమిటీ వారీకి సూచించారు, ప్రతి ఒక్కరు అన్నదమ్ముల మెలగాలని, ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో రంజాన్ జరుపుకోవాలని, అలాగే హిందువులు ఉగాది పండుగను కూడా అంతే భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, ఒకరికొకరు పరస్పరం సహకరించుకోవాలని, అన్నదమ్ముల పండగలను ప్రతి ఒక్కరు గౌరవించి ముందుకు వెళ్లాలని వారు తెలియజేశారు.. అలాగే హిందూ, ముస్లింలకు ఉగాది రంజాన్, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ మసీదుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డీఎస్సీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ శిక్షణ




**రామాపురం మేజర్ న్యూస్:** మెగా డీఎస్సీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం ఉచిత కోచింగ్ శిక్షణ ఏర్పాటు చేసిందని ఈ ఉచిత కోచింగ్ శిక్షణను ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు వినియోగించుకోవాలని అన్నమయ్య జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ తెలిపారు. గురువారం ఆయన రామాపురంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రులు నారా లోకేష్ బాబు, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము సాంఘిక సంక్షేమ శాఖ మరియు గిరిజన శాఖల ద్వారా ఎస్సీ, మరియు ఎస్టీ, అభ్యర్థులకు ఉచిత వసతి మరియు భోజనాది సదుపాయాలతో డీఎస్సీ శిక్షణ కొరకు ప్రైవేటు శిక్షణ సంస్థలను గుర్తించి వాటి ద్వారా శిక్షణ ఇప్పించుటకు అన్ని ఏర్పాట్లు చేయడమైనది. కావున %ూజ, ం ాు% అభ్యర్థులకు ఉచిత %ణూజ% కోచింగ్ " జ్ఞానభూమి" పోర్టల్ %ట్ట్రజూం.// ఎఅటఎ.ఖజూఎటంం. అఅ% వెబ్ పోర్టల్ లో ప్రారంభపడిన వెబ్ ఎంపికలు షార్ట్ లిస్ట్ చేసిన అర్హులందరూ పేస్ –%××% వెబ్ ఆప్షన్ లకు తమ వెబ్ ఆప్షన్ లను 28.03.2025. లోపు పూర్తి చేయవేలేను. ( చివరి తేదీ 28.03.2025) ఉచిత %ణూజ% కోచింగ్ కోసం %ూజ ం ాు%అభ్యర్థుల షార్ట్ లిస్ట్ చేసిన అభ్యర్థుల జాబితా %ట్ట్రం://ఎఅటఎ.ఖజూఎటంం.అఅ% వెబ్ పోర్టల్ లో ప్రదర్శించబడుతుంది షార్ట్ లిస్ట్ చేయబడిన అభ్యర్థులు 28.03.2025 న లేదా అంతకు ముందు వెబ్ ఆప్షన్ సర్వీస్ ద్వారా ఎంప్యానల్ చేయబడిన కోచింగ్ ఇన్ స్టిట్యూషన్ లకు తమ ప్రాధాన్యతలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ఎస్సీ కార్పొరేషన్ స్థలాల్లో ఆక్రమణలను తొలగిస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**నిర్మాణాలు ఉన్న తొలగిస్తామని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి తెలియజేశారు. గురువారం ఎస్సీ కార్పొరేషన్ సంబంధించిన స్థలాలను ఆమె పరిశీలించి, గతంలో చెప్పిన మాట ప్రకారం సర్వే కు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ కి సంబంధించిన భూములు ఆక్రమణకు గురయ్యాయని, అందులో ఇతర వ్యక్తులు అక్రమ నిర్మాణాలు జరిపారని తమకు ఫిర్యాదులు అందాయని, ఇప్పటికే ఒక మారు ఇక్కడ పరిశీలించి సర్వే కు ఆదేశించామని, వేగంగా సర్వేను పూర్తి చేసి ఆక్రమణలు ఉంటే తప్పనిసరిగా తొలగిస్తామని, అలాగే రెవెన్యూ అధికారులు ఇక్కడ కొంతమందికి ఇచ్చారని చెబుతున్నారని, ఆవైపు కూడా విచారించి ఎస్సీ కార్పొరేషన్ అనుమతి లేకుండా ఎలా ఎస్సీ కార్పొరేషన్‌కి సంబంధించిన భూములలో పట్టాలు ఇచ్చారో నిగ్గుతెలుస్తామని ఆమె తెలియజేశారు.

**త్వరగా సర్వే పూర్తి చేస్తాం**



గురువారం సర్వే చేసేందుకు ప్రయత్నించామని, అందుకు సంబంధించి చిన్న సాంకేతిక కారణాల వలన సర్వే మధ్యలోనే ఆగిపోయిందని, త్వరలో సర్వేని పూర్తి చేసి, ఎస్సీ కార్పొరేషన్‌కి సంబంధించి హద్దులను ఏర్పాటు చేస్తామని మండల సర్వేయర్ భవానీ తెలియజేశారు.

# పార్టీ జెండా మోసిన కార్యకర్తకు అవమానాలా..

**(మొదటి పేజీ తరువాయి)**ఎన్నికలు జరిగిన నేపథ్యంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన నాయకుడు వైయస్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన కార్యకర్తను సిఫారసు చేసి ఎన్నికల బరిలోకి దింపి నామినేషన్ వేయించి ఒంటిమిట్ట వైస్ ఎంపీపీగా ఏకగ్రీవంగా గెలిపించి శాలువా కప్పి పూలమాలవేసి గుర్తింపు ఇవ్వడం చాలా బాధాకరమన్నారు. గెలిచిన సభ్యురాలు తన గ్రామానికి చెందిన అభ్యర్థినని గతంలో కూడా తన భార్య అయిన మీనుగ.లక్ష్మీదేవి, అభ్యర్థికి పోటీ జరిగిందని రాజకీయంగా అభ్యంతరాలు జరిగాయని స్పష్టం చేశారు. ఉన్నపలంగా వైసీపీకి చెందిన కార్యకర్తను టిడిపిలోకి ఆహ్వానించి పదవులు ఇవ్వడం తనను తీవ్రంగా మనసు కలచి వేసిందని వాపోయాడు.30 సంవత్సరాల నుంచి తాను తెలుగుదేశం పార్టీని నమ్ముకుని కష్టాలు వచ్చినా సమస్యలు వచ్చవచ్చినా పార్టీ వీడకుండా జెండా మోసిన కార్యకర్తకు అవమానం కలగడం చాలా దురదృష్టకరమన్నాడు. పార్టీకి సేవ చేసే వారికి గుర్తింపు లేనప్పుడు పదవుల్లో ఉండడం దేనికని తనకు జరిగిన అవమానానికి తన పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించాడు. ఒంటిమిట్ట మండల యూనిట్ ఇన్చార్జిగా, రాజంపేట తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడిగా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాల్మీకి సాధికారిక కమిటీ కార్యదర్శిగా తనకు పదవులు ఉన్నాయని ఆ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు పత్రికా సమావేశంలో ఆవేదన వ్యక్తం చేస్తూ తెలపడం జరిగింది.

# గంగమ్మ తల్లి సన్నిధిలో చమర్తి

**(మొదటి పేజీ తరువాయి)**గురువారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట నడివీధి గంగమ్మ జాతరను గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుల, గ్రామస్తుల ఆహ్వానం మేరకు రాజంపేట నియోజకవర్గ పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి. జగన్మోహన్ రాజు ఒంటిమిట్ట గంగమ్మ తల్లి నీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అధ్యక్షుని కి మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పూలమాలలతో, డప్పులతో, బాణా సంచాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన జాతర నిమిత్తం తాత్కాలికంగా



నిర్వాహకులు ఏర్పాటుచేసిన గంగమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకొని గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ గ్రామస్తులు ఇచ్చిన విందు, సత్కారాలలో పాల్గొని విందు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు గజ్జల. నరసింహారెడ్డి, కాంట్రాక్టర్ వెంకటరమణ, కొత్తపల్లె బొబ్బిలి రాయుడు, జనసేన పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయన ఆదేశాలు,,,,అధికారుల జీ హుజూర్,,,

**(మొదటి పేజీ తరువాయి)**స్థానంలో తమ పేర్లు నమోదు చేసుకుని, ప్రస్తుతం వందల ఎకరాల భూములపై కన్నేశారు. ఇప్పటికే అనేక భూములు అన్యాక్రాంతం అయ్యి భూ కబ్జాదారుల చేతుల్లో నలుగుతుంటే ఇప్పుడు 2202 సర్వే నెంబర్ లో ఒక పెద్ద నాయకుని ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు ఎలా మారతారో తెలిపే ఉదాహరణే గురువారం పెద్దఓరం పాడు రెవిన్యూ గ్రామం లో 2202 సర్వే నంబర్ లో సర్వే చేసేందుకు అధికారులు వెళ్ళడం.పాపం ఆది నిబంధనలకు విరుద్ధం అని తెలిసినా ఏం చేస్తారు నాయకుల ఒత్తిడి అలాంటిది.

**సబ్ డివిజన్ కాలేదు,,ఎక్కడ భూమి చూపిస్తారు,,,**

2202 సర్వే నెంబర్ అనేది బ్లాక్ నెంబర్ గా ఉంది.ఇందులో సబ్ డివిజన్ కాకుండానే అనేక మంది తహసీల్దార్ ల ద్వారా ఆన్లైన్ చేసుకున్నారు.కొందరు మరి ముందుకు పోయి కొన్ని రికార్డులలో తమ పేర్లు నమోదు చేసుకున్నారు.ఇవ్వన్నీ గతంలో ఇక్కడ పని చేసిన అధికారుల ఆశకు ప్రతి బింబలుగా నిలుస్తాయి.అయితే అసలైన రికార్డుల్లో మాత్రమే అసలు ఈ సర్వే నెంబర్ లో ఎవరికి పట్టాలు ఇచ్చిన దాఖలాలు ఉండవు.మరి ప్రభుత్వం భూములు నిబంధనలకు విరుద్ధం గా ఆన్లైన్ చేసుకున్న కొందరు ఇప్పుడు సర్వే పేరుతో హద్దులు వేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని పులువురు ఆరోపిస్తున్నారు.మరి సబ్ డివిజన్ కానీ సర్వే నెంబర్ లో ఆన్లైన్ ఎలా అయ్యాయో,ఇప్పుడు సర్వే ఎలా చేస్తున్నారో,అధికారులపై ఒత్తిడి తెస్తున్న నాయకులు ఎవరో అని పలువురు చర్చించుకుంటున్నారు.మరి చూడాలి 2202 లో జరుగుతున్న రహస్య సేవలపై ఉన్నత అధికారులు దర్యాప్తు జరిపిస్తే అన్ని విషయాలు బయట పడే అవకాశం ఉంది.

# రైల్వేకోడూరు బలిజపల్లి గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ముక్కా వరలక్ష్మీ

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణం నడిబొడ్డున వెలిసిన బలిజపల్లి గంగమ్మ తల్లి దేవస్థానంలో మార్చి 27,గురువారం అమ్మవారిని దర్శించుకున్న రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ముక్కా వరలక్ష్మీకి, ఆలయ కమిటీ, అర్చకులు, స్థానిక కూటమి నాయకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. గంగమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగమ్మతల్లి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖశాంతులతో విలసిల్లాలని ముక్కా వరలక్ష్మీ అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానిక కూటమి నాయులు, ముక్కా అభిమానులు పాల్గొన్నారు.



# పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవుల్లో తొలి ప్రాధాన్యత

**- టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు**



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ వారికే పదవుల్లో తొలి ప్రాధాన్యత ఉంటుందని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు పేర్కొన్నారు.గురువారం తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి ఇంఛార్జ్ దాసిరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని దేవుళచెరువు పంచాయితి నందు తెలుగుదేశం పార్టీ కుటుంబ సాధికార సారదుల (కేఎస్ఎస్) కమిటీ నిర్వహణ సమావేశానికి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ యరగుడి సురేష్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కేవీ రమణ,మాజీ వైస్ ఎంపీపీ నరసింహా రెడ్డి,సర్పంచ్ కేశవరెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, భాస్కర్ నాయుడు,రషీద్,రామదాసు,సాయి,నాగరాజు, అర్జున,శంకర, శ్రీనివాసులు, రాము,చలపతి,యర్రంరెడ్డి, లక్ష్మీపతి,మారపరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నాగరాజు,గోపాలరెడ్డి,రేఖ, శివన్న,ఫకృద్ధిన్,నాగరాజు,రెడ్డెప్ప, చౌడప్ప, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# సేవాసంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం




**కలికిరి మేజర్ న్యూస్:**కలికిరి సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎల్ వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ వారి ఆధ్వర్యంలో నేడు(శుక్రవారం) మేడి కుర్తి గ్రామంలో దర్గా దగ్గర నేత్ర వైద్య క్యాంప్ ఏర్పాటు చేయబడునని తెలిపారు.మేడికుర్తి గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల వారు ఎవరికైనా ఎలాంటి కంటి సమస్య అయినా ఉంటే చికిత్స చేసి ఉచితంగా వైద్యము,ఆపరేషన్,మందులు ఈ క్యాంపు ద్వారా అందజేయబడునని ఈ అవకాశాన్ని ప్రజలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ వారు కోరారు. ఈ అవకాశాన్ని మండలం లోని ప్రజల సద్వినియోగం తెలుసుకోవాలని తెలిపారు.

# విద్యార్థులు వినూత్న పరిశోధనలపై దృష్టి సారించాలి

– క్రాపిన్ టెక్నాలజీస్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ కుమార్ రాజమణి





**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు గురువారం డీప్ లెర్నింగ్ (ఏఐ) ఇన్ అగ్రిటెక్ అండ్ హెల్త్‌కేర్ అనే అంశంపై సెమినార్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరులోని క్రాపిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ కుమార్ రాజమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ డీప్ లెర్నింగ్‌పై పోస్ట్‌డాక్టోరల్ పరిశోధన కేంద్రాలు మరియు ప్రత్యేకంగా అటెన్షన్ మెకానిజమ్‌లను ఉపయోగించి మెడికల్ ఇమేజ్ సెగ్మెంటేషన్ కోసం అధునాతన ఆర్కిటెక్చర్లపై విద్యార్థులకు అవగాహన పెంచారు. డాక్టర్ రాజమణి,వివిధ డీప్ లెర్నింగ్ అప్లికేషన్‌లపై తన విస్తృత నైపుణ్యాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ఆరోగ్య సంరక్షణ,వ్యవసాయం, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి,లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్.ఎల్.ఎంలు), నాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్.ఎల్.పి) మరిన్నింటిని కలిగి ఉన్న ప్రాజెక్ట్ ఆలోచనలపై ఆయన విలువైన అంతర్దృష్టులను అందించారు. వాస్తవ-ప్రపంచ అనువర్తనాలను చర్చించడంతో పాటు,ప్రస్తుతం ఉద్భవిస్తున్న సవాళ్లకు ఆచరణాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా వినూత్న పరిశోధనలో పాల్గొనాలని డాక్టర్ రాజమణి విద్యార్థులను ప్రోత్సహించారు. ఆయన పునాది భావనల నుండి అధునాతన పద్ధతుల వరకు లోతైన అభ్యాసంలో ప్రావీణ్యం సంపాదించడంపై మార్గదర్శకత్వం అందించారు. ఈ రంగంలోని ప్రఖ్యాత పరిశోధకుల ప్రొఫైల్‌లను విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ సెమినార్ స్ఫూర్తిదాయకంగా సమాచారం అందించేదిగా నిరూపించబడింది. విద్యార్థులను పరిశ్రమ-సంబంధిత జ్ఞానంతో సన్నద్ధం చేస్తుంది మరియు కృత్రిమ మేధస్సులో అత్యాధునిక పరిశోధనలను అన్వేషించడానికి వారిని ప్రేరేపిస్తుంది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎంఎల్,క్లౌడ్ టెక్నాలజీపై విశ్వం కళాశాలలో బూట్ క్యాంపు






**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్లకు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు ఏఐఎంఎల్ క్లౌడ్ టెక్నాలజీలపై బూట్ క్యాంపును ఐబీఎం స్కిల్ బిల్డ్ మరియు ఎడ్యునెట్ ఫౌండేషనుతో సంయుక్తంగా నిర్వహించింది. విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్ ఏఐఎంఎల్ క్లౌడ్ టెక్నాలజీలపై రెండు రోజుల బూట్ క్యాంపును నిర్వహించింది. విద్యార్థులకు ఈ ఆధునిక టెక్నాలజీలో ప్రాక్టికల్ శిక్షణ పొందే గొప్ప అవకాశం అందించింది. ఈ బూట్ క్యాంపును నరేంద్ర ఏలూరి నిర్వహించారు. ఏఐఎంఎల్ ,క్లౌడ్ కంప్యూటింగుపై ప్రావీణ్యమైన శిక్షణను అందించారు. విద్యార్థులు విలువైన ప్రాక్టికల్ అనుభవం పొందారు తద్వారా వారు ఈ రంగాలలో భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలను సాధించడానికి తమ నైపుణ్యాలను పెంపొందించుకున్నారు. విశ్వంఇంజనీరింగ్‌కాలేజ్‌ప్రిన్సిపల్‌డాక్టర్ డి.రమ ణారెడ్డి ఈ టెక్నాలజీలు భవిష్యత్తులో విస్తార మైన అవకాశాలపై మాట్లాడారు. ఏఐఎంఎల్ క్లౌడ్ టెక్నా లజీలు ఇప్పుడు వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలు ఈ బూట్ క్యాంపు విద్యార్థులకు ఈ రంగాల్లో కెరియర్ ప్రారంభించడానికి గొప్ప అవకాశం అందిస్తోంది. కాలేజ్ చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి విద్యార్థులు ఈ బూట్ క్యాంప్ ద్వారా పొందిన శిక్షణను సద్వినియోగం చేసుకొని నూతన టెక్నాలజీలలో మంచి కెరీర్ సాధించడానికిప్రయత్నించాలనిసూచించారు. ఈబూట్‌క్యాంప్ విద్యార్థులకు ట్రెండింగ్ టాపిక్స్ ఆధునిక టూల్స్ వివిధ సాఫ్ట్వేర్ ఉత్పత్తులపై అవగాహనను అందించింది. ఇది సృజనాత్మక ఆలోచనలు ప్రేరేపించడంతోపాటు ఏఐఎంఎల్ క్లౌడ్ టెక్నాలజీలపై వారి అవగాహనను గణనీయంగా పెంచింది. ఈ బూట్ క్యాంపు ద్వారా విద్యార్థులు సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ డేటా సైన్స్ క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాలలో ప్రాధాన్యతనుమరింత బాగా అర్థం చేసుకున్నారు ఈ ఉన్నత డిమాండ్ రంగాలలో కెరీర్ అవకాశాలను ఎలా అన్లాక్ చేయాలనే దానిపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ వసంత సెలవ కుమార్‌హెచ్‌ఓడిసిఎస్సి,డాక్టర్ బి. హేమశ్రీ హెచ్‌ఓడి ఏఐడిఎస్,డాక్టర్ ఎం. అంజన్‌కుమార్,ప్రోగ్రాంకన్వీనర్‌పి. విశ్వనాథ రెడ్డిలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వేలం పాట




**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పంచాయతీలో 20 25-2026 సంవత్సరానికి గాను గురువారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వేలం పాటలలో 42,8 4,500 ఆదాయం వచ్చింది. వారపు సొంత వేలం పాటలో చింతపర్తికి చెందిన అశోక్ కుమార్ రెడ్డి 28 లక్షల 25 వేల రూపాయలు గాను వేలం పాట పాడి దక్కించుకున్నారు. దినసరి కూరగాయల మార్కెట్ 5 లక్షల 55 వేల రూపాయలకు పీలేరు కు చెందిన జహీర్ అహ్మద్, అనే వ్యక్తి దక్కించుకున్నాడు. ప్రైవేట్ వాహనాల రుసుము వసూలుకు ఐదు లక్షల 2000 రూపాయలకు బషీర్ అహ్మద్ అనే వ్యక్తి దక్కించుకున్నారు. జంతు వధశాల 3లక్షల 25 వేల రూపాయలకు షరీఫ్ అనే వ్యక్తి దక్కించుకున్నాడు. పంచాయతీ పరిధిలోని 30 రూములను టెండర్ల ద్వారా లక్ష పదివేల 900 రూపాయలు నెలసరి ఆదాయం వచ్చింది. గత సంవత్సరంలో జరిగిన వేలం పాటలో పంచాయితీకి 18 లక్షల 77, 500 మాత్రమే వచ్చాయి. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 24 లక్షల ఏడు వేల రూపాయలు అదనంగా వచ్చాయి. పంచాయతీ కార్యదర్శి గురు మోహన్ వేలంపాటదారులకు సమయం చెప్పకుండా ఒకరినొకరిని మాట్లాడ ఇవ్వకుండా ఉదయం 10 గంటలకిపాటదారులనుండిడీడీలుతీసు కోవడంతో పోలీసుబందోబస్తుఏర్పాటుచేయడంతో పంచాయతీకు ఇంత పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వారపు సంత 18, 78 వేల రూపాయలుఅదనంగావచ్చాయి. ఈ కార్యక్రమంలో మదనపల్లి డిఎల్పిఓ నాగరాజు ఈవోపీఆర్డీ లతీఫ్ ఖాన్, సర్పంచ్ హబీబ్ బాషా,సీఐ యుగంధర్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరామ రజక సేవా సంఘానికి కేటాయించిన స్థలంపై కబ్జాదారుల కన్ను

– రజకులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే జహా – రజక సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు ముసలికుంట నాగయ్య



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** శ్రీరామ రజక సేవా సంఘం సభ్యుల ఇంటి స్థలాలకు కేటాయించిన స్థలంలో అక్రమణదారులు ప్రవేశించి అడ్డు తగులు తున్నారని రజక సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు,శ్రీరామ రజక సేవా సంఘం అధ్యక్షులు,టిడిపి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య అన్నారు. గురువారం స్థానిక బి.కె.పల్లి 513 సర్వే నెంబరులో శ్రీరామ రజక సేవా సంఘానికి కేటాయించిన 1.72 ఎకరా స్థలానికి సంబంధించి హైకోర్టు ఆదేశాలు,ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఆ స్థలానికి సరిహద్దులను చూపించడం జరిగింది. దీంతో ఈ స్థలాన్ని కాపాడు కోవడానికి సరిహద్దుల్లో రాతి కుసాలను కమిటీ సభ్యులు కలసి నాటు తుంటే అక్రమణదారులు దుర్భాషలాడుతూ అడ్డుకోవడాన్ని నాగయ్య తీవ్రంగా ఖండించారు. ఈ స్థలం విషయంలో గడిచిన మూడు దశాబ్దాలుగా న్యాయం కోసం పోరాడుతున్నామని ఇందులో భాగంగా రెవెన్యూ అధికారులు 1.72 ఎకరాల స్థలాన్ని కుల వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న రజకులకు కేటాయిస్తు సర్వే చేయడం జరిగిందని గుర్తుచేశారు. ఈ విషయంలో మదనపల్లి ఎమ్మెల్యే జహా సానుకూలంగా స్పందిస్తూ రజకుల పక్షపాతిగా సమస్యను పరిష్కరించాలని సూచించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శ్రీరామ రజక సేవా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ దీర్ఘకాలంగా రజకులు ఇంటి స్థలాల కోసం చేస్తున్న నిరీక్షణకు తెరదించి,అందరికి న్యాయం చేసి సభ్యులకు ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే బి.కె పల్లిలో 513 సర్వే నెంబరులో శ్రీరామ రజక సేవా సంఘానికి కేటాయించిన 1.72 ఎకరా స్థలంలో కబ్జాలను అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యులు ముద్దిమడుగు రామూర్తి,సంఘం గౌరవ అధ్యక్షులు ఎన్.వెంకటరమణ,సభ్యులు అపర్ణ,మంగమ్మ, అరుణ, శారదమ్మ, మంజుల, చంద్రకళ, వెంకటరత్నమ్మతోపాటు పలువురు పాల్గొన్నారు.

# పీలేరు న్యాయవాదుల సంఘం ఎన్నిక ప్రశాంతం







**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు న్యాయవాదుల సంఘం ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. స్థానిక వార్ అసోసియేషన్ కు ఈనెల 17న నామినేషన్లు జరిగాయి. అలాగే 20వ తేదీన సంఘం కోశాధికారిగా పి. షౌకత్ అలీ, సంయుక్త కార్యదర్సర్శిగా వై. నాగసుధాకర్ రెడ్డి, క్రీడా విభాగం కార్యదర్శిగా ఎస్. నిరంజన్ కుమార్, గ్రంథాలయ కార్యదర్శిగా పూజారి ఎల్లప్పలుఏకగ్రీవంగాఎన్నికయ్యారు. మిగిలిన అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవుల కోసం ఇద్దరేసి పోటీ పడుతుండడంతో పోలింగ్ అనివార్యమైంది. దీంతో టి. నిరంజన్ ఎన్నికల చీఫ్ గా వ్యవహరిస్తూ గురువారం న్యాయవాదుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్య దర్శి స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ లో మొత్తం 76 మంది సభ్యులుండగా వారిలో 74 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో అధ్యక్ష స్థానానికి పోటీ చేసిన బిసి పురుషోత్తం రెడ్డికి 45 ఓట్లు, ఎస్ఎండి రఫీ అన్సారీకి 27 ఓట్లు పోలయ్యాయి. అదేవిధంగా ఉపాధిక్ష పదవికి పోటీ చేసిన కె. రామస్వామి రెడ్డికి 42 ఓట్లు, తెనాలి రామ సుబ్రమణ్యంకు 29 ఓట్లు దక్కాయి. ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసిన ఆర్. చంద్రశేఖర్‌కు 46 ఓట్లు, ఏ. నరసింహా రెడ్డికి 26 ఓట్లు లభించాయి. కొత్తగా ఎన్నికైన వారికి న్యాయమేదుల సం ఘం సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# వైభవంగా గంగమ్మ జాతర

♦ ప్రజలను ఆకట్టుకున్న కోలాటం, ఎడ్ల పందాలు ♦ అధిక సంఖ్యలో భక్తులు గంగమ్మ జాతరకు హాజరు ♦ భక్తులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించిన నిర్వాహకులు

**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఒంటిమిట్టలో గురు వారం నిర్వాహకులు గ్రామస్తుల ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నడివీధి గంగమ్మ జాతర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు ప్రత్యేక మైన విద్యుత్ దీపాలతో, భక్తులకు ఆహ్వానం పలుకుతూ ఆహ్వాన చిత్రాలు గంగమ్మ తల్లి ముఖచిత్రాలు ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో గ్రామ పురవీధుల్లో అలంకరించడం జరిగి ంది. అనంతరము మామిడి తోరణాలతో తాటాకుమట్టలతో, ఈతమట్టలతో తాత్కాలిక ఆలయాన్ని ఏర్పాటు చేశారు. అనాదికాలంగా వస్తున్న సంప్రదాయ ప్రకారం గ్రామ పురోహితుడు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ జాతర నిమిత్తం నిర్వాహకులు ఏర్పాటుచేసిన తాత్కాలిక ఆలయంలో స్వస్తి పుణ్యావా చనము, మహా గణపతి పూజ, ఇతర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా సాంప్రదాయం ప్రకారం కంసల ఆచారి ఇంటి నుండి బంక మట్టితో చేసిన గంగమ్మ తల్లి అమ్మవారి ప్రతిరూపాన్ని తయారుచేసి



అద్భుతంగా అలంకరించి డప్పులతో, బజంత్రీలతో, బాణా సంచాలతో జంతు బలులునిర్వహిస్తూఆలయంలో తాత్కాలికంగా ప్రతిష్ట చేశారు. ఒంటిమిట్ట ప్రజలే కాకుండా పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు గంగమ్మ జాతరలో పాల్గొని యధా శక్తిగా బోనాలు, జంతుబలులు, టెంకాయ, కర్పూరము, తాంబూలం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. నిర్వాహకులు గ్రామస్తుల సహాయ సహకారాలతో గంగమ్మ జాతరకు ఒంటిమిట్టకు వచ్చిన భక్తులకు కాలక్షేపంగా చిన్నారులతో కోలాటం నిర్వహించారు. మధ్యాహ్నం వృషభరాజములచే బండలాగుడు పోటీలునిర్వహించారు. ఈపోటీలలో గెలుపొం దిన వృషభరాజముల యజ మానులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ బండలాగుడు పోటీలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఏదేమైనప్పటికీ ఒంటి మిట్టపురప్రజలసహాయసహకారాలతో గం గమ్మ జాతర వైభవంగా జరిగిందని చెప్పాలి.

## ఘనంగా గంగారపు రామదాస్ చౌదరి పుట్టినరోజు వేడుకలు

– జనసేన పార్టీ నాయకులు రాజారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ప్రజా నాయకుడు,పిలిస్తే పలికే ప్రజల మనిషి,ఎంతో ఉన్నతమైన ఆశయాలు కలిగిన వ్యక్తి జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి అందరికీ ఆదర్శనీయుడని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రదాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్ పేర్కొన్నారు.గురువారం జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి పుట్టిన రోజు వేడుకలను గురువారం కోళ్లబైలు–1 పంచాయితీ వైఎస్ఆర్ కాలనీలో రాజారెడ్డి ఆద్వర్యంలో అట్టహాసంగా జరిగాయి. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,కేక్ కట్ చేసి జనసేన నాయకులు,కార్యకర్తలు పంచిపెట్టారు.ఈ వేడుకలకు జనసేనపార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్,తాళ్ల గిరి,జనసేన నాయకులు బండి మనోహర్,ఉమ్మడి చిత్తూరు జిల్లా జాయింట్ సెక్రటరీ గజ్జల రెడ్డెప్ప,పట్టణ సెక్రటరీ జనార్ధన్,సెక్షన్ శంకర,రాఘవ రెడ్డి,రవి,పురుషోత్తం, మనోహర్, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు పూలమాలలు వేసి,పూల బోకేలు అందించి దుశ్శాలువతో సన్మానించారు.అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి ప్రజలకు నిరంతరం అందు బాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతార న్నారు.జనసేన పార్టీ రాయలసీమ జిల్లాల కో–కన్వీనరుగా ఆయన సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని కొనియాడారు.ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు,ప్రసాదించడంతో రాజ కీయంగా ఆయన ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిం చారు.అనంతరం గంగారపు రామదాస్ చౌదరి మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, శ్రేయోభి లాషులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి పట్ల నిజాలు నిగ్గు తేల్చాలి

– గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై లోతుగా దర్యాప్తు చేయాలని గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు ప్రభుత్వాన్ని కోరారు.గురువారం పట్టణం లోని ఎస్బిఐ కాలనీ పీటర్ రాక్ ప్రార్ధనా మందిరం నందు పాస్టర్ పగడాల ప్రవీణ్ రాజమండ్రి నందు రోడ్డు ప్రమాదంలో అనుమానాస్పదంగా మరణించిన దైవజను లకు వారు సంతాపం తెలిపారు.వారి ఆత్మకు శాంతి కలగాలని గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ ప్రార్ధించింది.ఈ సందర్భంగా జాన్ బాబు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతిరోజు క్రైస్తవ సంఘాలు,పాస్టర్లపైన సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు.పాస్టర్ ప్రవీణ్ మృతి విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్, హెూం మంత్రి వంగలపూడి అనిత,పోలీస్ అధికారు లను అప్రమత్తం చేసి కేసును వేగవంతం చేసినందుకు పాస్టర్లు అసోసియే షన్ తరపున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామ న్నారు.క్రైస్తవ పాస్టర్ల పైన దాడి చేసిన వారిని ఉపేక్షించకూడదని,అలాగే క్రైస్తవ సంఘ ములపైన దాడి చేయకుండా గట్టి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.జాన్ బాబు,పాస్టర్ సెక్రటరీ ఎస్.సుందర్ సింగ్,ట్రెజరర్ పాస్టర్ ఎం. జీవరత్నం,పాస్టర్ ఎం.పాల్,పాస్టర్ జె. దివాకర్,పాస్టర్ డబ్ల్యూ.సల్మాన్,పాస్టర్ జె.సామ్యూల్,బ్రదర్ ఎం.కృష్ణప్ప,బ్రదర్ బి.జీవరాజు,బ్రదర్ బయ్యారెడ్డి,పాస్టర్ ప్రమీలమ్మ (రేచల్), డి.నిర్మల, ఎస్.సుకన్య, ఎస్.శాంతమ్మ, జి.అలీసమ్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లిని దర్శించుకున్న మేడ విజయ శేఖర్ శేఖర్ రెడ్డి

ఘన స్వాగతం పలికిన స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు

**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండలం నడింపల్లి గ్రామంలో గంగమ్మ జాతరను గురువారం గ్రామస్తులు నిర్వహిస్తున్న నేపథ్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుల, గ్రామస్తుల ఆహ్వానం మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మేడ. విజయ్ శేఖర్ రెడ్డి గంగమ్మ తల్లి ఆలయం వద్దకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పూలమాలలతో, డప్పులతో, బాణా సంచాల తో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన జాతర నిమిత్తం తాత్కాలికంగా నిర్వాహకులు ఏర్పాటుచేసిన గంగమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకొని గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా మేడ విజయ శేఖర్ రెడ్డి గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామం అంతా సుభిక్షంగా ప్రజలు ఆయురా రోగ్యాలతో ఉండాలంటే కచ్చితంగా గ్రామ దేవతలను పూజించాలని ప్రతి సంవత్సరము జాతరలు జరుపుకోవాలని గ్రామదేవతల ఆశీర్వాదాలు కచ్చితంగా మనపై ఉండాలని కావున ప్రతి ఏడు గ్రామంలో జాతర వేడుకగా జరుపుకోవాలని తెలియజేశారు. అనంతరము ఆయన గ్రామస్తుల ఇచ్చిన విందులో పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలో జరుగుతున్న రాజకీయ విశేషాల గురించి ప్రత్యేకంగా కార్యకర్తలని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట చెరువు నీటి సంఘం అధ్యక్షుడు పాటూరు. గంగిరెడ్డి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తులసి .దిలీప్ కుమార్, యద్దల. విజయ సాగర్ , లేబాక సర్పంచ్ నరసయ్య, టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, ముమ్మడి మదన్మోహన్ రెడ్డి, రాము యాదవ్, ప్రతాపరెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి , నాగార్జున, విజయరామయ్య , పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నమాచార్య యూనివర్సిటీలో కౌత్ ఐటి సంస్థతో సాంకేతిక అవగాహన కార్యక్రమం



**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమాచార్య యూనివర్సిటీ, న్యూ బోయనపల్లి, రాజంపేట క్యాంపస్‌లో ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఒక విశిష్ట సాంకేతిక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ కౌత్‌ఐటీ , హైదరాబాద్ నుండి డా. కృష్ణ నాగరాజన్ (సీఈఓ) మరియు పుత్లూరు మోహన్ రెడ్డి (సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్) ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. ముఖ్య అతిథి డా. కృష్ణ నాగరాజన్ తమ ప్రసంగంలో కౌత్ ఐటి సంస్థ పరిచయం చేస్తూ, సంస్థ 1999లో స్థాపించబడిందని, ఇది రెండు సార్లు సి ఎం ఎం ఐ దేవ్ లెవెల్ 3 ప్రమాణాన్ని పొందిన ఉత్తమ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి సంస్థ అని తెలిపారు. సంస్థ ప్రధానంగా రెండు విభాగాల్లో సేవలందిస్తుందని వివరించారు: మొదటిది ఎంబెడెడ్ సాఫ్ట్‌వేర్ విభాగం - ఇది ఫర్మ్‌వేర్, మల్టీమీడియా కోడెక్‌లు, పారిశ్రామిక కమ్యూనికేషన్ ప్రోటోకాల్స్ అభివృద్ధి చేస్తుందిబీ రెండవది అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ విభాగం - ఇది వెబ్, మొబైల్, హెల్త్‌కేర్, డేటా మైనింగ్ వంటి అప్లికేషన్ల అభివృద్ధిలో నిపుణత కలిగి ఉంది. ఈ సంస్థ రూపొందించిన కోడెక్‌లు ప్రపంచవ్యాప్తంగా టెలికాం సంస్థలు వినియోగిస్తున్నాయి. తరువాత పుత్లూరు మోహన్ రెడ్డి విద్యార్థులకు తాజా సాంకేతిక అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా టైమ్ సెన్సిటివ్ నెట్‌వర్కింగ్ , ప్రెసిషన్ టైమ్ ప్రోటోకాల్ , ఫ్యాక్టరీ మరియు గ్రిడ్ ఆటోమేషన్, మోటార్ నియంత్రణ మరియు డ్రైవ్స్, లినక్స్ అప్‌స్ట్రీమింగ్ వంటి అంశాలను వివరించారు. టీఎస్ ఎన్ సాంకేతికత సమాచారం సమయానికి ఖచ్చితంగా చేరేలా చేయడంలో ఎంత ముఖ్యమైందో వివరించారు. పిటిపి ద్వారా నానోసెకండ్ స్థాయిలోసమయ ఖచ్చితత్వాన్ని సాధించవచ్చని తెలిపారు. ఈ టెక్నాలజీలు పరిశ్రమల ఆటోమేషన్, విద్యుత్ నియంత్రణ వ్యవస్థల్లో ప్రాధాన్యత కలిగినవిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్నమాచార్య యూనివర్సిటీ ప్రో-చాన్స్‌లర్ సి. అభిషేక్ రెడ్డి , వైస్ చాన్స్‌లర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి , అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, రాజంపేట ప్రిన్సిపాల్ డా. ఎస్. ఎమ్. వీ. నారాయణ హాజరై ముఖ్య అతిథులను గౌరవించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎ. సునీల్ - ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ హెడ్, అన్నమాచార్య గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, మరియు టీపీఓలు డా. ఓ. హేమకేశవులు, డా. వి. సత్యేంద్ర కుమార్, ఏ. రమేష్ బాబు మరియు ఇతర ప్లేస్‌మెంట్ బృందం విద్యార్థుల పరిశ్రమ సంబంధిత అవగాహన పెంపొందించడంలో ఎంతో విలువైన పాత్ర పోషించారు. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల ద్వారా పరిశ్రమలో మారుతున్న సాంకేతిక ధోరణులపై స్పష్టమైన అవగాహనతో పాటు కెరీర్‌కు మార్గనిర్దేశనం పొందారు.







# ఉగాది, రంజాన్ సందర్భంగా ఉచితంగా సరుకులు పంపిణీ

## పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి - రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా గురువారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని ఆంజనేయవీధి, 14 వ వార్డు నందు టిడిపి నాయకులు దేవేందర్ రెడ్డి, జ్ఞానేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు ఉచిత నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది, రంజాన్ పండుగ సందర్భంగా టిడిపి నాయకులు దేవేందర్ రెడ్డి, జ్ఞానేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం ఎంత గర్వించదగ్గ విషయమన్నారు. పేదలకు సాయంచేయడంలోఎంతోసంతృప్తి ఉంటుందని ప్రతి ఒక్కరు పేదలకు సాయం చేసి ఆదుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్ర మంలో పలువురుటిడిపినాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



# దాతృత్వం చాటుకున్న ఫ్రెండ్స్ హెల్పింగ్ ఫౌండేషన్ సంస్థ




**నందలూరు మేజర్ న్యూస్:** రాజంపేట మండలం లోని బోయినపల్లి గ్రామం నందు గల ఇసుకపల్లి లో ఉన్నటువంటి లవింగ్ అర్ఫ్ ఆర్ఫెనిజ్ అనాధ బాలల గృహం నందు నివాసముంటున్న 18 మంది అనాధ బాలలకు ఫ్రెండ్స్ హెల్పింగ్ ఫౌండేషన్ (కువైట్) వారు అక్కడ పిల్లలకు రూపాయలు 70,000/- విలువగల ఇనుప మంచాల ను విరాళంగా ఇచ్చి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆ అనాధ బాలల ఆశ్రమం గత 10 సంవత్సరాలుగా నడుపుతూ ఉన్నామని మాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు. మా సంస్థను , పిల్లలకు ఇంత పెద్ద మొత్తంతో మంచాలు ఇచ్చిన ఫ్రెండ్స్ హెల్పింగ్ ఫౌండేషన్ మరి ఒకసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఫ్రెండ్స్ హెల్పింగ్ ఫౌండేషన్‌సభ్యులు మాట్లాడుతూ అనాథలకు , వృద్ధా ఆశ్రమాలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ సంస్థను స్థాపించడం జరిగిందని, సమాజ సేవ కోసం తమ వంతు చేయడానికి ముందు ఉంటామని సభ్యులు తెలిపారు.

# మంత్రి కృషితో క్రిటికల్ కేర్ బ్లాక్ మంజూరు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చరిత్ర సృష్టించారని టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి పేర్కొన్నారు. గురువారం నాడు తన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆయుష్మన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్టక్చర్ మిషన్ పథకంలో భాగంగా రాష్ట్రానికి 5 క్రిటికల్ కేర్ బ్లాక్లు మంజూరు అయ్యాయని అందులో మన రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు కావడం , అందుకు కృషి చేసిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి రాయచోటి నియోజక వర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో 50 బెడ్లతో అత్యాధునిక క్రిటికల్ కేర్ ఐసియు విభాగం రూ.23.75 కోట్లతో ఏర్పాటు కానున్నదని ఆయన తెలిపారు. కేంద్రం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు 5 క్రిటికల్ కేర్లు మంజూరు చేయడం రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి గొప్ప వరంగా మారిందన్నారు. రాయచోటి ఏరియా ఆసుపత్రికి అత్యాధునిక క్రిటికల్ కేర్ బ్లాక్ కేటాయించడంతో రాయచోటి చరిత్రలో ఓ చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోనున్నదన్నారు. ఈ క్రిటికల్ కేర్లో అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ప్రమాదాలకు గురైన వారు, తీవ్రమైన అనారోగ్యంతో ఉన్న వారికి ఈ క్రిటికల్ కేర్లో మెరుగైన చికిత్సలు అంద నున్నాయని తెలిపారు. ఈ క్రిటికల్ కేర్ లు రాష్ట్రానికి మంజూరు

- రూ.23.75 కోట్లు నిధులు విడుదల
- వైద్య రంగానికి నూతన ఊపిరి
- రాయచోటి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు
- రాయచోటి చరిత్రలో మరిచిపోలేని రికార్డు
- మంత్రి రాంప్రసాద్ రెడ్డి కృషి ఆమోఘం
- నేడు మంత్రి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు
- టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి

చేసేందుకు సహకరించిన కేంద్రంలోని ఎన్డిఏ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి, మంత్రి నారా లోకేష్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనేజింగ్ సెక్రటరీ కొట్టే చలపతి, మాజీ కౌన్సిలర్ బి ఎంకె రషీద్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు యూసూఫ్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు రాయచోటి పట్టణంలోని సుండుపల్లిరోడ్డు నందలి పండ్ల మార్కెట్ వద్ద శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇఫ్తార్‌విందునుఏర్పాటుచేసినట్లు టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాద ర్ వలి తెలిపారు. ఈ ఇఫ్తార్ విందుకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ముస్లిం సోదర, సోదరీమణులు తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ప్రభుత్వ పాఠశాలలకు విద్యాసామాగ్రి వితరణ




**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు మండలం శివరామపురం ప్రాథమిక పాఠశాలలో నివాసియైన ఏ.బీ.సీ. సొసైటీ సంస్థ తరపున రాజేంద్ర ఆచారి కుమార్తె శ్రీమతి సుమలత తన సొంత ఊరిపై మమకారంతో ప్రాథమిక పాఠశాలలకు స్పోర్ట్స్ ( క్రీడా సామాగ్రి) మెటీరియల్, మరియు నోటు పుస్తకాలు తదితర విద్యా విషయం సామాగ్రిని గురువారం అందజేశారు. మండల విద్యా శాఖ అధికారులు వై లోకేశ్వర్ రెడ్డిబి పద్మావతమ్మల అధ్యక్షతన విద్యార్థులకి నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, అట్టలుఆట పోటీలలో గెలిచిన వారికి, క్రీడా సామాగ్రి ని తమ కుమార్తె తరపున విద్యార్థులందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ దాత రాజేంద్రాచారి కుమార్తె సుమలత విద్యా సామాగ్రిని వితరణ చేయడం చాలా ఆనందదాయకమని, ప్రభుత్వ పాఠశాలలో చాలామంది నిరుపేద పిల్లలు చదువుతున్నారని, వారు విద్య పట్ల ఉత్సాహం కలిగించడానికి ఇది ఎంతో తోడ్పడుతుందని, గత పది సంవత్సరాలుగా సుమలత మరియు వారి తండ్రి రాజేంద్ర చారి గారు సేవాస్ఫూర్తితో, గొప్ప మానవత హృదయముతో దాతృత్వాన్ని చాటు తున్నారని, కొని యాడారు . శివరాంపురం పాఠశాలతో పాటు పీలేరు లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో కూడా వారు ఈ విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో శివరాంపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఉపాధ్యా యులు రేఖ, వసంతకుమారి, లక్ష్మీపురం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్ర హ్మణ్యం, గీతారాణి మమత సి ఆర్ పి లు మురళీధర్ రాజు మాధవి పాల్గొన్నారు.

## శ్రీ సాయి బాలాజీ విద్యార్థి నవోదయకు ఎంపిక



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ పాఠశాలలో 5వ తరగతి నుంచి చదువుతున్న విద్యార్థి ఎర్రబాపు నిరంజన్ కుమార్ రెడ్డి జవహర్ నవోదయ ఎంట్రన్స్ పరీక్ష వ్రాయగా నవోదయ కు ఎంపిక అయినట్లు పాఠశాల అధినేతలు పోకల బాబు,ఉప్పల పాటి శ్రీనివాసరాజులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో ఒకటి నుంచి ఐదు వరకు చదివిన ఈ విద్యార్థి జవహర్ నవోదయ ఎంట్రన్స్ పరీక్ష వ్రాయగా ఎంపికైనట్లు వారు తెలిపారు. అదేవిధంగా తమ పాఠశాలలో కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులు జవహర్ నవోదయ, సైనిక్ పాఠశాలలకు ఎంపికైనట్లు వారు తెలిపారు నవోదయ కు ఎంపికైన విద్యార్థిని నిరంజన్ కుమార్ రెడ్డిని పాఠశాల అధ్యాపక బృందం ఘనంగా అభినందిం చారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంక టేశ్వర్లు, కళ్యాణి, వెంకటయ్య, సుకన్య, అరుణ,లిఖిత, మాధురి తదితరులు పాల్గొన్నారు

## నవోదయకు ఎంపికైన శ్రీచైతన్య చిల్డ్రన్స్ అకాడమీ విద్యార్థిని

– ఆర్.తీర్థికను అభినందించిన ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** బి.కొత్తకోట పట్టణం,శ్రీచైతన్య చిల్డ్రన్స్ అకాడమీలో చదువుతున్న పెద్దతిప్పసముద్రం మండలం రాపూరివారిపల్లెకు చెందిన ఆర్.హరినాథ్ రెడ్డి కుమార్తె ఆర్.తీర్థిక 6వ తరగతి ప్రవేశాలకై నిర్వహించిన జవహర్ నవోదయ ఎంట్రన్స్ పరీక్ష రాసింది. ఇటీవల విడుదలైన ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించి జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికై ంది. ఈ సందర్భంగా తీర్థిక తల్లి దండ్రులు మాట్లాడుతూ మా కుమార్తె చిన్నతనం నుండి చదువుపై ఎంతో మక్కువ కలిగి ఉండేద న్నారు.తమ కుమార్తె ఆసక్తిని చూసి జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేయించామని,అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను ఎంతో శ్రద్ధగా విని, పట్టుదలతో చదివి ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చూపి జవహర్ నవోదయకు ఎంపిక కావడం గర్వంగా ఉం దన్నారు.ఇందుకు సహ క రించిన పాఠశాల ఉపాధ్యా యులు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. ఇందులో భాగంగా జవహర్ నవోదయకు ఎంపికైన ఆర్.తీర్థికను పలువురు ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## నేడు ఆదిత్య డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

– విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ పిలుపు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని రంగసముద్రం రోడ్డు నందు గల ఆదిత్య డిగ్రీ కళాశాలలో నేడు అనగా శుక్రవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ బెంగళూరు,చెన్నై నగరాలలో ప్రసిద్ధిగాంచిన ఆల్ డిజి టెక్నాలజీ కంపెనీ వారిచే ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. గుర్తింపు పొందిన కళాశాల నుండి ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారు ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చునన్నారు.ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులు సదరు కంపెనీలో టెక్నికల్ సపోర్టరుగా విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఉద్యోగాలు ఎంపికైన వారికి ఇన్సెంటివులతో కలిపి నెలకు రూ.17,500వేతనం లభిస్తుందన్నారు.కావున బి.కొత్తకోట మండలంలో డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

– కనీస వేతనం రూ.26 వేలు వేతనం ఇవ్వాలి – సిఐటియు నాయకుల డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరిం చాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు,కోశాధికారి టి.హరిశర్మలు డిమాండ్ చేశారు.గురువారం తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ల సమావేశం మదనపల్లి ఆసుపత్రి వద్ద జరిగింది.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు,కోశాధికారి టి.హరింద్రనాథ్ శర్మలు మాట్లాడుతూ తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ డ్రైవర్ల సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయని వారికి సరైన వేతనాలు కూడా ఇవ్వడం లేదని వారి సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.డ్రైవర్లు అందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మార్చి 31వ తేదీ అరబిందో సంస్థ కాంట్రాక్ట్ రద్దు కావడంతో మరో కాంట్రాక్ట్ వస్తే పాత ఎంప్లాయిస్ ను కొనసాగించాలని కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం రూ.7850 ఇస్తున్నారని ఈ జీతాలతో కుటుంబాలను పోషించుకోవడం ఎలా అని ప్రశ్నించారు. డ్రైవర్లందరకు కనీస వేతనం అమలు చేయాలని పిఎఫ్ యాజమాన్యం తరపున కట్టారని వాహనాలు మరమ్మత్తురు ప్రభుత్వాన్ని చేయించాలని ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.నేడు ఉన్నటువంటి ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచాలి నిత్యవసర సరుకులు ధరలు ఇళ్ల అద్దెలు,స్కూల్ ఫీజులు ఇవి,అవి అని తేడా లేకుండా ప్రతి వస్తువు విపరీతమైన ధరలు పెరిగిపోయి సామాన్యుడు బతకలేని పరిస్థితుల్లో ఉన్నది కనుక తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాన్ని అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నదని తెలిపారు.గత కొన్నేళ్లుగా అనుభవం కలిగిన డ్రైవర్లు డెలివరీ అయిన మహిళలను సురక్షితంగా తీసుకెళుతున్నటువంటి వారిని కాంట్రాక్టర్ మారినప్పుడు తొలగించాలని చూస్తే సిఐటియు చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగరాజు,తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లు వి.కృష్ణప్ప, పి. గంగాధర్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధవటం అటవీ ప్రాంతంలో సాల్ట్ లిక్స్‌లు ఏర్పాటు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** ఫారెస్ట్ రేంజ్ పరిధి సిద్ధవటం రేంజ్ లో వన్యప్రాణుల కోసం సాల్ట్ లిక్స్ లను ఏర్పాటు చేశామని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి అన్నారు ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ కడప డిఎఫ్ఓ నితిన్ కుమార్ ఆదేశాల మేరకు సిద్ధవటం రేంజ్ లోని అన్ని ఫారెస్ట్ బీట్లలో వన్యప్రాణులకు నీటి కొరత ఆహారం కొరతను కొంతవరకు తగ్గించేందుకు 200 పైగా సాల్ట్ లుక్స్ లను ( ఉప్పు గడ్డలు) ఏర్పాటు చేశామన్నారు ఈ ఉప్పు గడ్డలో మినరల్స్ ఉండడం వల్ల వాటిని వన్యప్రాణులు నాకితే వాటికి కావలసిన మినరల్స్ అందు తాయని ఫారెస్ట్ రేంజర్ అన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఓబులేసు ఎఫ్ ఎస్ ఓ సురేష్ బాబు అటవీ సిబ్బంది పాల్గొన్నారు

## 30న టిటిడి ఆధ్వర్యంలో ఉగాది పంచాంగ శ్రవణం

**రాజంపేట,మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 30న ఆదివారం సాయంత్రం6గంటలకు ఉగాది పర్వ దినాన్ని పురస్కరించుకొని స్థానిక మెయిన్ రోడ్‌లో గలఆంజనేయస్వామిదేవస్థానంలో పంచాంగ శ్రవణంకార్యక్రమంఉంటుందనిజిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ డాక్టర్ టి. గోపి బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ వేద పండితులు యతిరాజం హరి నాథ శర్మ పంచాంగశ్రవణం,ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ ఉగాది ప్రాసస్త్యాన్ని గురించి వివరించనున్నారనిఆయనతెలిపారు. అనంతరంవిచ్చేసినభక్తులకుఉగాదిపచ్చడి, వడపప్పు, పానకం వితరణ ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరైజయప్రదంచేయాలనిఆయన కోరారు.

## రైల్వేకోడూరు విక్టరీ చిల్డ్రన్స్ స్కూల్‌లో వెలసిన ఆణిముత్యం అహర్




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు స్థానిక విక్టరీ చిల్డ్రన్స్ స్కూల్ నుండి 2024-25 సంవత్సరమునకు జరిగినటువంటి జవహర్ నవోదయ ఎంట్రన్స్ ఫలితాలలో విజయ పతాకం ఎగరవేసిన స్థానిక పగడాలపల్లి లోనిరమాదేవి,సునీల్‌కుమార్ ల కుమారుడు అయినటువంటి.అహర నివేదిక 100కి 91 మార్కులుసాధించిజాతీయస్థాయిలో ప్రతిష్టాత్మక మైనటువంటి జవహర్ నవోదయ స్కూలు నందు 6వ తరగతి చదువుటకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా విక్టరీ చిల్డ్రన్స్ స్కూల్ కరస్పాండెంట్ పద్మావతి మరియు సహచర ఉపాధ్యాయ బృందం అహర్ నివేదికను అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలంలోని గంగరాజు పురం ప్రధాన రహదారి సమీపంలో గత రాత్రిగుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఒక గుర్తు తెలియని వ్యక్తి సంఘటన స్థలంలోని మృతి చెందినట్లు స్థానిక పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా ఏ వాహనం ఢీకొనందు అతివేగమా లేక అన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ముఖ్యంగా మృతుడి తలపై టైర్లు ఎక్కడంతో చిత్రవదగా పగలడంతో మృతుడి గుర్తుపట్టలేనంత విధంగా తయారైంది. మృతడి మృతదేహాన్ని స్వాధీన పరుచుకుని శవ పరిక్ష నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు.



# డెంగూ జ్వరం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

▸ జాగ్రత్తలు పాటిస్తే వ్యాధిని నివారించవచ్చు ▸ కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ఏ.శంకర ఎంబిబిఎస్ ముఖాముఖి



డాక్టర్ ఏ.శంకర్ ఎంబిబిఎస్

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** మండలంలో ఎటువంటి వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్నాయి.వాటి నివారణ చర్యలపై డాక్టర్ ఏ.శంకర ఎంబిబిఎస్ తో నేటిదినపత్రిక సూర్య విలేకరి ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో విరోచనాలు, వాంతులు,ఎండలకు మొహం వాడిపోవడం,వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటే సకాలంలో మంచినీరు,మజ్జిగ, నిమ్మరసం,కొబ్బరినీరు, ఎక్కువగా తాగడం, పిల్లలు, మరియు వయసు పై పడ్డవారు ఎండలకు బయటకు రాకుండా ఇంటి పట్టే ఉండి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని అత్యవసర సమయంలో ఇంటి నుంచి బయటికి రావాలనుకున్నప్పుడు ఎండ తీవ్రతను తగ్గించుకునేందుకు జాగ్రత్తలు తీసుకొని గొడుగు,టోపీ, వాడడం మంచిదని సూచించారు :1.ఉన్నట్టుండి జ్వరం ఉధృతంగా రావడం 2.అధికంగా తలనొప్పి,ఎక్కువగా నొసటిపై తలనొప్పి రావడం 3.కంటిలోపల నొప్పి వచ్చి కంటి కదలికలను తగ్గించుట,కన్ను కదిలినప్పుడు నొప్పి ఎక్కువ అగుట4.కండరాలు,కీళ్ళ నొప్పి కలుగుట

5.వాంతి అయినట్లు భ్రాంతి కలగడం6.నోరు ఎండిపోవడం,అధిక దాహం పై లక్షణాలు కలిగి ఉన్నచో వెంటనే మీ సమీపంలో గల ఆసుపత్రి నందు చూపించుకొని వ్యాధి నివారణ కొరకు చికిత్స పొందాలన్నారు.ఈ వ్యాధికి ప్రత్యేకమైన చికిత్స అంటూ ఏదీ లేదు.కావున ప్రజలు వెంటనే స్పందించి,జ్వర తీవ్రతను గుర్తించి,పై తెలిపిన లక్షణాల నివారణ కొరకు వెంటనే తగిన చికిత్స పొందగలరు.ఈ విషయం సంబంధిత ఆరోగ్య శాఖాధికారులకు వెంటనే తెలియచేయవలెను.

**విలేఖరి అడిగిన ప్రశ్నలు:**

**వ్యాధి వ్యాపించే విధానం**

1.ఈ వ్యాధి ఒక రకమైన ఆర్బోవైరస్ వలన సంక్రమించును 2.ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి ఏడిస్ ఈజిప్టై అనే దోమకాటు వలన వ్యాప్తి జరుగును.3.ఈ దోమలు పగలే కుట్టును4.ఈ రకమైన దోమలు మన ఇంటి పరిసరాలలో నీరు కనీసం వారం రోజులు నిలువ ఉన్నచో,ఈ దోమలు వృద్ధి చెందును5.ఈ దోమలు గ్రుడ్డు పెట్టి పెరుగుటకు ఈ క్రింద తెలిపిన వస్తువులు/పరిసరాలు అనూకూలమైనవి.ఎయిర్ కూలర్స్, రిఫ్రిజిరేటర్లో గల డ్రిప్ ఫ్యాన్,పూలకుండీల క్రింద గల సాసర్లు,బయట పెట్టిన టైర్లు,మూతలు పెట్టని నీరు నిల్వచేసే తొట్టెలు,కుండీలు,ఫౌంటెన్స్,ఖాళీ డ్రమ్ములు,సన్ షేడ్స్ పై నిల్చిన వాన నీరు,బిల్డింగుల పైన నిల్చిన వాన నీరు.

1.ఇతర పనికిరాని,పగిలిపోయిన పస్తువులు2.ఈ దోమ ఇంటిలో గల చీకటి ప్రదేశాలలో నివసించుచుండును 3.వాడకుండా వదిలి వేసిన పచ్చడి రోళ్ళు4.ఫ్లవర్ వాజ్,కొబ్బరి చిప్పలు,పగిలిన సీసాలు,పగిలిపోయిన కప్పులు,చెట్టు తొర్రలు మొదలైనవి

దోమల నివాసాలను తొలగించుట నీరు నిల్వను, పనికిరాని కూలర్లను,టైర్లు, పాత్రలు,డ్రమ్ములు, పూల కుండీలు ఇతరత్రా కనీస అవసరాలకు ఉంచుకొని పనికిరాని వాటిని తీసివేయవలెను,ఇండ్లలోని మరియు వెలుపల నీటి నిల్వలను పారబోయవలెను.నీటి ట్యాంకునకు మూతలుంచవలెను.నీటి నిల్వలు గల వాటిని వారానికి ఒకసారి ఖాళీ చేయించుచూ వారంలో ఒక రోజు డ్రైడే (డ్రై డే) విధానము తప్పక పాటించుచూ రావలెను.అదే విధంగా జనవాసములందు సంఫీభావంతోపై కార్యక్రమములను పాటింపచేయవలెను.

**బి) వ్యక్తిగత జాగ్రత్తలు :** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం దోమతెరలు,నివారణ మందులు వాడి దోమకాటు నుండి విముక్తి పొందవచ్చును.పొడుగు ప్యాంట్లు,పొడుగు చేతులు గల చొక్కాలు ధరించవలెను. అన్ని భాగాలు రక్షణ కలిగే విధంగా వేసుకోవాలి.పిల్లలకు శరీర భాగాలు పూర్తిగా కప్పబడునట్లు దుస్తులు వేయవలెను

**చికిత్స :** ముఖ్యంగా డెంగీ వస్తే రక్తంలో ప్లేట్‌లెట్లు తగ్గుతాయని భయపడుతూ ఎంతోమంది రక్తనిధులకు పరుగులు తీస్తున్నారు.ఈ ప్లేట్‌లెట్ల గురించి అవగాహన పెంచుకోవటం అవసరం.

మన రక్తంలో తెల్లకణాలు,ఎర్రకణాలతో పాటు ప్లేట్‌లెట్లు కూడా ఉంటాయి.ఇవి రక్తస్రావం జరగకుండా రక్తం గడ్డకట్టటంలో ప్రముఖపాత్ర పోషిస్తాయి.సాధారణంగా మన రక్తంలో ఈ ప్లేట్‌లెట్ కణాలు 1.5 లక్షల నుంచి 4.5 లక్షల వరకూ ఉంటాయి.వీటి సంఖ్య బాగా పడిపోతే రక్తస్రావం కావటానికి దారితీస్తుంది.

**ప్లేట్‌లెట్‌లు** 40 వేల వరకూ ఉంటే సాధారణంగా రక్తస్రావం కాదు.30 వేల వరకు ఉంటే కొద్దిగా రక్తస్రావమవ్వొచ్చు. 20 వేలకు పడిపోతే రక్తస్రావం ఎక్కువగా అవుతుంది.10 వేలు మాత్రమే ఉంటే బ్లీడింగ్ విపరీతంగా అవుతుంది.

– కొన్నిసార్లు రక్తపరీక్షలో ప్లేట్‌లెట్ కణాల లెక్కింపులో తప్పులు రావొచ్చు.కాబట్టి బాగా తక్కువ సంఖ్యలో ఉన్నట్టు తేలితే మరోసారి పరీక్ష చేసి నిర్ధారించుకోవటం అవసరం.

**అల్లోపతి :** డెంగూ విషజ్వరం చాలా ప్రమాదకరమ్కెంది. ఎయిడ్స్ లాగే దీనికి నివారణ తప్ప చికిత్స లేదంటారు. అయితే ఈ విషజ్వరం సోకిన వారంతా మరణిస్తారనేది అపోహ.ఇది దానంతకు అదే తగ్గాలి తప్ప మందులతో నయం అయ్యేది కాదని వ్కెద్యులు అంటున్నారు.రోగికి విశ్రాంతి అవసరము, జ్వరానికి,పారాసిటమాల్ తగ్గడానికి సెలైన్లు,మరే విధమైన బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ రాకుండా మంచి బ్రాడ్ స్పెక్ట్రం యాంటిబయోటిక్ ఇవ్వాలి. పౌష్టికాహారము,అన్ని వేడి చేసి తినాలి.కారము,పులుపు,మ సాలా ఆహారము తినకూడదు.బ్లీడింగ్ అవకాశముంటే స్టెప్టాక్రోమ్ లాంటి మందులు ముందుగానే ఇవ్వాలి.ప్లేట్ లెట్ కౌంట్ తగ్గితే 1-2 యూనిట్స్ ప్లేట్ లెట్స్ ఇవ్వాలి.

**ఆయుర్వేద వైద్యం :** వ్యాధి లక్షణాలు తగ్గటానికి కూడా ఔషధాలు వాడుతుంది.వేప,కషాయ,వేపనూనె,కామంచి మొక్క కషాయం,ఉమ్మెత్తు మొక్క సారం జ్వరం నొప్పులు తగ్గడానికి వాడటం ఉంది. తులసి, పుదీనా, అల్లం, యాలకలు,దాల్చినచెక్క వగైరాలతో చేసిన కషాయం చెమట పట్టడానికి,జ్వరం తగ్గడానికి వాడతారు.

**మూలికావైద్యం :** 1.డెంగ్యూ జ్వరానికి అద్భుతమైన మూలికా,చాలా త్వరగా వ్యాధిని నయంచేసేది,చౌక అయింది.తేలికగా అందరికీ అన్నిచోట్లా లభించేది.పల్లె ప్రాంతాల్లో కూడా లభించేది.పర్పుల్ రంగులో ఉండే చిలగడదుంప ఆకుల కషాయం.చిలగడ దుంపల పర్పుల్ రంగు ఆకులు ఇంత సమర్ధవంతంగా పనిచేయడానికి శాస్త్రీయమైన కారణాలే ఉన్నాయి.

**బొప్పాయి రసంతో డెంగీకి విరుగుడు అని సామాజిక మద్యమానంలో ప్రచారం జరుగుతుంది దీనిపై :** బొప్పాయి ఆకుల రసం,బొప్పాయి కాయ,బొప్పాయి రసంతో డెంగీ వ్యాధిని నివారించవచ్చు.బొప్పాయి కాయ మనిషికి ప్రకృతి అందించిన కానుక. దాన్ని వీలైనపుడల్లా తింటూ ఉండడం ఆరోగ్యానికి ఎంతో మంచిది.ఆడ బొప్పాయి చెట్టు ఆకులు,ఈనెలు,కాండము లేకుండా మెత్తగా దంచి రసము (పసరు) తీయాలి.సుమారు 10 మి.లీ చొప్పున్న ప్రతిరోజూ ఉదయము,సాయంత్రం త్రాగాలి.ఇలా 5 రోజులు తీసుకుంటే డెంగీ జ్వరము తగ్గుతుంది.ముఖ్యముగా ప్లేట్-లెట్ కౌంట్ తగ్గకుండా ఉంటుంది.దీనికి తోడుగా పారాసెటమాల్ మాత్రలు కూడా ఇవ్వాలి.నీరసము,డీహైడ్రేషన్ ఉంటే సెలైన్ ఇవ్వవలసి ఉంటుంది.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న జ్వరాలన్నీ డెంగీ కాదు.రెండు మూడు రకాల వ్కెరస్‌ల కలయిక వల్ల వస్తున్న జ్వరాలు ఎక్కువగా ఉన్నాయి.ఈ కొత్త తరహా జ్వరాలు దాదాపుగా డెంగీ లక్షణాలను పోలి ఉన్నాయని వ్కెద్యనిపుణులు నిర్ధారించారు.తీవ్రమైన జ్వరం (102 డిగ్రీలకు పైగా) తలనొప్పి,కండరాలు,కడుపులో నొప్పి, శరీరంపై ఎర్రటి దద్దుర్లు రావడం లాంటి లక్షణాలు ఉంటే వ్కెద్యులను సంప్రదించి రక్త పరీక్షలు చేయించు కోవాల్సిన అవసరం ఉంది.జ్వరం సోకిన ప్రతి ఒక్కరికి రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం సాధారణం.కనుక భయపడాల్సిన పనిలేదు.రక్తకణాలు (ప్లేట్‌లెట్ కౌంట్) 80 వేల కంటే తగ్గితే ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకోవాలి.ఈ సందర్భంలో మరోసారి 'ఎలీసా' పరీక్ష చేయించుకుని,అందులో డెంగీ అని నిర్ధారణ అయితే అందుకు తగ్గట్లు చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది.నిర్ధారణ కాకుంటే సాధారణ చికిత్స సరిపోతుంది.రోగికి రక్తకణాల సంఖ్య 30 వేల వరకు ఉన్నా,డెంగీకాకుంటే ప్రమాదం ఉండదనీ,చికిత్సతో తిరిగి రెండుమూడు రోజుల్లో సాధారణ స్థితికి వస్తారని ఇలాంటి వారికి రక్తం ఎక్కించాల్సిన పనిలేదని తెలిపారు.

## పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

– మదనపల్లె క్రైస్తవ ఐక్యవేదిక డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** క్రైస్తవ బోధకుడు,పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని మదనపల్లె క్రైస్తవ వేదిక డిమాండ్ చేసింది.గురువారం స్థానిక సిఎస్ఐ జెసిఎం కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు.ఈ సందర్భంగా సిఎస్ఐజెసిఎం చర్చ్ చైర్మన్ రెవరెండ్ డాక్టర్ సునీల్ వరకుమార్ మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన విజయవాడ నుంచి రాజమండ్రికి ద్విచక్రవాహనంలో వెళ్తున్న పాస్టర్ ప్రవీణ్ పగడాల మార్గమధ్యంలో దుర్మరణం పాలైన సంగతి తెలిసిందేనన్నారు.అయితే అతను ప్రమాదవశాత్తు చనిపోలేదని,అతని మృతిపై ఎన్నో అనుమానాలున్నట్లు పలు ప్రసార మాధ్యమాల ద్వారా తెలుస్తోందన్నారు.అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడన్న ఆరోపణల నేపథ్యంలో ఆయన మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపించి ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు. సత్యాన్వేషిగా తన జీవితంలో ప్రజాసేవ నిమిత్తం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ప్రవీణ్ హత్యకు గురయ్యాడన్న అనుమానాలు బలపడుతున్నాయన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ కేసును సీరియస్ గా తీసుకొని లోతైన దర్యాప్తు చేసి ఇంతటి ఘాతకానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు. అనంతరం ప్రవీణ్ మృతికి సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు అబ్రహామ్,మేరి,నోయల్,మ్యాథ్యూస్,డేవిడ్ రాజు,జాన్ అతిశం,పాల్ వెంకట్రమణ,శ్యామ్ ఆర్థర్,సుధాకర్,లేవి చర్చి పెద్దలు జేఈ భక్తవత్సలం, క్రిస్టఫర్, ఆనంద్, శేఖర్, జాషువా,సూరి,మధు,డేవిడ్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాల దాహార్తి తీర్చేందుకు కలసికట్టుగా ముందుకు సాగుదాం

– వాటర్ బౌల్స్ ఉచితంగా అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్

– సంస్థ వ్యవస్థాపకులు అబూ బక్కర్ సిద్ధిఖ్ వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వేసవి వచ్చిందంటే చాలు నీటి చుక్క కోసం అల్లాడిపోతాం. కాలు బయట పెడితే కాసిన్ని నీళ్లు ఎక్కడ దొరుకుతాయా అని ఆశతో వెదుకుతుంటాం. ఎప్పటికప్పుడు ఉష్ణతా పాన్ని తీర్చుకునేందుకు ఏదో రూపంలో నీటిని శరీరానికి అందిస్తుంటాం.అందుకే వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చాలా చోట్ల చలి వేంద్రాలుఏర్పాటుచేస్తారు.మరి మూగజీవాల పరిస్థితి ఏమిటి...? చుక్కనీటి కోసం మైళ్ల దూరం ప్రయాణిస్తూ ప్రాణాలు కోల్పోతున్నాయి.పక్షి జాతుల్లో కొన్ని అంతరించి పోవడానికి వేసవి ఒక కారణమని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో మనం ఏమీచేయాలేమా?అనిహెల్పింగ్‌మైండ్స్ నిర్వాహకులు ఆలోచిం చారు.మండుటెం డలు ఈ వేసవిలోపక్షులు,మూగజీవాలదాహార్తి తీర్చడానికి మట్టితో తయారు చేయబడిన వాటర్ బౌల్స్‌అండ్‌సిమెంటుతో తయారు చేయబడిన వాటర్ బౌల్స్ మదన పల్లిలో ఉచితంగా తమ సంస్థ కార్యాల యంలో అందిస్తున్నట్లు హెల్పింగ్‌మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ తెలిపారు. హెల్పింగ్ మైండ్స్ సభ్యులు దినకర్,పురుషోత్తం,బషీర్,కిరణ్ పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ నీతి, నిజాయితీకి కట్టుబడి ఉంటుంది

**– అశాంతికి ఎక్కడ తావివ్వని పార్టీ టిడిపి – రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**




**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నీతి నిజాయితీకి ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నీతి నిజాయితీకి కట్టుబడి ఉంటుందని ఎక్కడ అశాంతికి తావివ్వని పార్టీ తెలుగుదేశం పార్టీ అని మంత్రి తెలిపారు. కడప ఉమ్మడి జిల్లాలో జరిగిన జడ్పీ చైర్మన్ ఎన్నికలలో మా పార్టీ నాయకులు కార్యకర్తలు ఎటువంటి జోక్యం చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జడ్పీ చైర్మన్ ఎన్నిక జరిగేందుకు సహకరించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో గత ముఖ్యమంత్రిగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగకుండా రౌడీయిజం, పోలీస్ ఇజంతో అప్పట్లో రాష్ట్రంలోని స్థానిక సంస్థలన్నీ అస్తగతం చేసుకోవడం జరిగిందన్నారు. కానీ తెలుగుదేశం పార్టీ ఏర్పడి తొమ్మిది నెలలు అయిందని మేము ఎక్కడ కూడా మున్సిపల్ చైర్మన్‌గానీ,జడ్పీచైర్మన్‌గానీ,ఎంపీపీలను దించడానికి మా నాయకత్వం గానీ మేము గాని ముందుకు రావడం లేదన్నారు. ఎందుకంటే ఈ ప్రభుత్వంలో ఎక్కడ కూడా ఆ శాంతికి చోటు ఉండదన్నారు. కడప ఉమ్మడి జిల్లాలో జడ్పీ చైర్మన్‌గా వైసీపీ అభ్యర్థి ఎన్నిక కావడంతో వారు ఏదో గొప్ప ఘనకార్యం చేసినట్లు హడావిడి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 50 జెడ్పిటిసి లు రాజీనామా చేసి ఎన్నికలకు వస్తే ఈ జిల్లాలో ఎవరు గెలుస్తారో అందరూ అర్థం చేసుకోవాలి. అంతేగాని వాళ్లు కుర్చీల కోసం కొట్లాడుకోవడం టిడిపి పై యుద్ధం చేసి జెడ్పీ చైర్మన్ ను కైవసం చేసుకున్నామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే ఒకటి, ఒకటిన్నర సంవత్సరాలలో స్థానిక సంస్థలకు ఎన్నికలు వస్తాయని కూటమి ప్రభుత్వం ఎంత మంది మెజార్టీ ఎమ్మెల్యేలతో అధికారంలోకి వచ్చిందో అదే విధంగా మళ్లీ ప్రతిఎన్నికలలోవిజయాలకుఅవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు.

# శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలన

**బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం – టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి**







**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానములు ఆధ్వర్యంలో ఏప్రిల్ 5వ తేదీ నుంచి ఒంటిమిట్టలో నిర్వహించే శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో, వేదిక వద్ద నిర్వహిస్తున్న ఏర్పాట్లను పరిశీలించేందుకు గురువారం టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి ఒంటిమిట్టకు రావడం జరిగింది. ముందుగా ఆయన శ్రీ కోదండరామస్వామి దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి ఆయన గోత్రనామాలతోశ్రీ కోదండరామస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరంఆయనశ్రీకోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తుల సౌకర్యార్థం టీటీడీ వారి ఆధ్వర్యంలో గుత్తేదారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో ఆలయంలో వెలుపల ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఏప్రిల్ 11వ తేదీన సాయంత్రం టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించే సీతారామ కళ్యాణ వేదిక వద్ద నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు. గుత్తేదారులతో ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్నా యని చేసే పనులలో జాప్యం ఉండకూడదని వీలైనంత తొందరగా నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యాల విషయంలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదన్నారు. భక్తుల రద్దీని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఏ విషయంలోను రాజీ పడకుండా అన్ని సమకూర్చాల్సిన బాధ్యత సంబంధిత సిబ్బందిపై ఉందన్నారు. టీటీడీలో ఉన్న వివిధ విభాగాల వారు ప్రణాళికా ప్రకారంగా పనులు చేస్తున్నారన్నారు.2015 వ సంవత్సరం నుంచి ఒంటిమిట్ట శ్రీరామనవమి ఉత్సవాలు రాష్ట్ర పండుగ వలె టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ప్రభుత్వ లాంచన ప్రాయంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు ముత్యాలు తలంబ్రాలు అందుతున్నాయని స్పష్టం చేశాడు. కళ్యాణ వేదిక వద్ద ప్రవేశనిష్క్రమణప్రదేశాలలోభక్తులనుఆకట్టుకునేలాపుష్పాలం కరణలు, శ్రీ సీత రామ కళ్యాణం వీక్షించేందుకు భక్తుల సౌకర్యార్థం ఎల్ఈడి టీవీలు, తాగునీరు, అన్న ప్రసాదాలు ,మజ్జిగ, స్వామివారి ముత్యాలు తలంబ్రాలు వితరణ, క్యూలైన్లు, మరుగుదొడ్లు, విచారణ కేంద్రాలు, భక్తుల వాహనాల నిలుపుదల ప్రదేశాలు అత్యంత ప్రధా నంగా కలిగి ఉండాలని కావున సిబ్బందివాటినిదృష్టిలోపెట్టుకుని పను లునిర్వర్తించాలన్నారు. సీతారామ స్వామి కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. గుత్తేదారులు నిర్వహిస్తున్న పనులనుపర్యవేక్షించడంజరిగింది.టిటిడి అధికారులు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, శేషారెడ్డి, శ్రీరాంకుమార్, సదా లక్ష్మీ ,శాస్త్రి ఉన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో బావిలో పడి మృతి చెందిన విషాదకర సంఘటన తంబళ్లపల్లె మండల కేంద్రంలో చోటు చేసుకుంది. తంబళ్లపల్లె తూర్పు హరిజనవాడకు చెందిన జి.వి. రమణ కుమారుడు జి. భరత్ (27) బుధవారం మధ్యాహ్నం తన స్నేహితులతో కలిసి తంబళ్లపల్లె కు సమీపంలోని రేణిమానిబావి వద్ద మద్యం సేవించడానికి వెళ్ళాడు. అనంతరం సాయంత్రం వరకు భరత్ ఇంటికి రాకపోవడంతో కంగారు పడిన జివి రమణ కుటుంబ సభ్యులు ఫోన్ చేసిన ఎత్తకపోవడంతో రాత్రి చుట్టుపక్కల ప్రాంతాలు వెతికి రేణిమాణి బావి వద్ద వెతుకుతుండగా సెల్ ఫోన్ మోగిన శబ్దము వినిపించింది. బావి గట్టున సెల్ ఫోను తోబాటు భరత్ కు చెందిన ఓ చెప్పు కనపడింది. రాత్రిపూట కావడంతో ఇండ్లకు తిరిగి వచ్చారు. గురువారం ఉదయం బావిలో పడిపోయాడేమోనని వెతక సాగారు. సాయంత్రం వరకు వెతికినా బావి లోతు ఎక్కువ ఉండడంతో ప్రయోజనం లేక తిరిగి వచ్చారు. సాయంత్రం 6 గంటల ప్రాంతంలో భరత్ మృతదేహం బావిలో తేలినట్లు సమాచారం వచ్చింది. హుటా హుటిన ఎస్సై లోకేష్ రెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని బావిలో నుండి భరత్ మృతదేహాన్ని బయటకు తీయించి అనుమానాస్పద కేసుగా నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. భరత్ తో పాటు ఎంతమంది ఉన్నారు. గొడవలు ఏమైనా జరిగి కొట్టి పడేశారా అని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భరత్ ప్రైవేట్ బస్సులో పనిచేసేవాడు. అవసాన దశలో మమ్ములను పోషించాల్సిన కుమారుడు ఆకస్మిక మృతి చెందడంతో జీవి రమణ కుటుంబ సభ్యులు కన్నీరుగా మున్నీరుగా వినిపించారు. భరత్ మృతిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు ఎస్ఐ లోకేష్ రెడ్డిని కోరారు.

# దాతలారా దయ చూపండి... ఓ కుటుంబ ఆవేదన...



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలం గూడుపల్లి పంచాయతీ కనుగొండవారిపల్లికు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త నాగమల్లప్పకుమారుడు కే జనార్ధన్ ఆరోగ్యం అస్తవ్యస్తంగా ఉంది. నాగ మల్లప్పకు ఇద్దరు కుమారులు ఒక కుమారుడు కొద్ది సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మరో కుమా రుడు కే జనార్ధన్ గూడుపల్లి పంచాయతీకి వీఆర్‌ఏగా పని చేస్తున్నాడు కొన్ని సంవత్సరాల క్రితమే ఇతని భార్య త్రివేణి చనిపోయింది.ఇతనికి మూడు సంవత్స రాలుగా లివర్ సమస్యతో బాధపడుతూ తిరుపతి రుయా ఆసుపత్రి లో చికిత్స పొం దుతున్నాడు. ఆసుపత్రి సిబ్బంది 15 రోజుల క్రితం తనకు కావలసిన చికిత్స ఇక్కడ లేదని ఇంటికి పంపేశారు. ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స చేయించుకోవాలంటే 50 లక్షల వరకు ఖర్చు అవుతుందని హాస్పిటల్ సిబ్బంది పేర్కొన్నారు. బాధితుడికి ముగ్గురు పిల్లలు ఉన్నారు జనార్ధన్ తల్లిదండ్రులు 60 సంవత్సరాలు దాటిన వ్యక్తులు అవడంతో పిల్లల పోషణ కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉందని 50 లక్షలు మేముఎలా కట్టగలమని విలపిస్తు దాతలారా దయ చూపండి అంటూ కూటమి ప్రభుత్వమే తమని ఆదుకోవాలని నాగమల్లప్ప దంపతులు చిన్నారులు వేడుకుంటున్నారు.

# రెడ్ వుడ్ పార్కును కాపాడుకుందాం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర పురం ఎస్టీ కాలనీ సమీపంలో ఉన్న రెడ్ వుడ్ పార్క్ ను పరిశుభ్రంగా ఉంచుకుందామని రైల్వేకోడూరు రేంజర్ పిఏ శ్యాంసుందర్ తెలిపారు. ఈ సందర్భంగా డి ఎఫ్ ఓ జనార్దన్ సింగ్ ఆదేశాల మేరకు రైల్వే కోడూరు ఎంపీడీవో సి హెచ్ నాగార్జున సహకారంతో రెడ్ వుడ్ పార్కును పూర్తిస్థాయిలో శుభ్రంగా ఉంచుకున్నందుకు చుట్టుపక్కల ఉన్నవారు సహరించాలని వారు కోరారు. పూర్తిస్థాయిలో ఇంటి నుండి చెత్తను చుట్టుపక్కల వేయకుండా అందరూ శుభ్రతలు పాటించాలని సమీప కాలనీవాసులకు వారు సూచించారు. స్వచ్ఛ భారత్ దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించి పార్కు అభివృద్ధికి సహరించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుడిగి శివయ్య కోడూరు అటవి శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడుకి ఘనసన్మానం...

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని వేపురికోట ఎం పి యు పి ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు నవోదయ పరీక్షలో ప్రతిభ కనబరిచిన సందర్భంగా ముగ్గురు విద్యార్థులు బి.ర్.స్.సి. సారధి, బి. సాత్విక్ రెడ్డి,ఎస్. జోషిక లకు, వారి ఉపాధ్యాయుడు ఉమాశంకర్ కు సరైన విద్య బోధించి ప్రతిభ కనబరిచినందుకు మండలవిద్యా శాఖధికారి వెంకటరమణతోటి ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు శాలువతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాలలో ఇదేవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి బోధన అందించి ప్రతిభ కనపర్చాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు సాటిగా పోటీ తత్వంతో పనిచేయాలని మా ఉపాధ్యాయుడు ఉమా శంకర్ ను ఆదర్శంగా తీసుకొని జిల్లాలో మన మండలం మొదటి స్థానంలో నిలవాలని తెలిపారు.





రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు పట్టణం, గిరిజమ్మ వీధి వాస్తవ్యులు, కొత్త కోడూరు గంగమ్మ తల్లి దేవస్థానం ఛైర్మన్ చెన్నంశెట్టి కుమార్ మార్చి 27, గురువారం ఉదయం గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కూటమి నాయకులతో కలిసి, వెంటనే నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేయడం జరిగింది.

# ఒంటిమిట్ట ఉపాధ్యక్ష పదవి ఏకగ్రీవం



**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట వైస్ ఎంపీపీ గా గతంలో గడ్డం .జనార్దన్ రెడ్డి ఎన్నికైన నేపథ్యంలో ఆయన మృతి చెందడంతో ఒంటిమిట్ట వైస్ ఎంపీపీ స్థానం ఖాళీ అవడంతో గురువారం అధికారికంగా ఒంటిమిట్ట వైస్ ఎంపీపీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి మేడ. విజయ శేఖర్ రెడ్డి అభ్యర్థిని నల్లగొండ .లక్ష్మీదేవి, పెన్న పేరూరు ఎంపీటీసీ ముమ్మడి. నారాయణరెడ్డి వైస్ ఎంపీపీ స్థానానికి నామినేషన్ వేయడం జరిగింది. దీంతో పోటీ తీవ్రంగా ఉంటుం దని భావించారు. ఎన్నికలు ప్రారంభమయ్యే చివరి నిమిషంలో ముమ్మడి. నారాయణరెడ్డి స్వచ్ఛందంగా నామినేషన్ను ఉపసంహరించుకోవడం జరిగింది. ఈ సన్నివేశంతో అందరి అంచనాలు తారుమార య్యాయి. మేడా. విజయ శేఖర్ రెడ్డి సిఫారసు చేసిన అభ్యర్థిని నల్లగొండ. లక్ష్మీదేవి ఏకగ్రీవంగా వైస్ ఎంపీపీ పదవిని సొంతం చేసుకోవడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది. పరస్పర అంగీకారాలతోనే ఈ సన్నివేశాలు చోటు చేసుకున్నాయని అనుకుంటున్నారు. ఏకగ్రీవంగా వైస్ ఎంపీపీ గా నల్లగొండ .లక్ష్మీదేవి ఎన్నిక కావడంతో విజయశేఖర్‌రెడ్డి అనుచరులు బాణాసంచాలు పేల్చుతూ ఒకరినొకరు తీపి మిఠాయిలు తినిపించుకోవడం జరిగింది. ఉప ఎంపీపీ గా ఎన్నికైన అభ్యర్థిని నల్లగొండ లక్ష్మి దేవి మాట్లాడుతూ ఇంతటి మహోన్నత పదవిని తనకుకట్టబెట్టినందుకు మండలాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకుతోడుగాఉంటానని ఇటువంటి అవకాశం కల్పించినం దుకు తమ నాయకునికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసింది. ఆమె విజయం కోసం కృషిచేసిన వారిలో ముమ్మడి. మదన్మోహన్ రెడ్డి, తులసి. దిలీప్ కుమార్, దున్నతుల .రఘురాం రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వినోద్ రెడ్డి, వెంకటేష్, దత్తాత్రేయులు తదితరులు ఉన్నారు.

## చెన్నంశెట్టి కుమార్ అకాల మరణానికి నివాళులర్పించిన గ్రామపంచాయతీ, స్నేహితులు బంధుమిత్రులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు గిరిజమ్మ వీధిలో నివాసం ఉంటున్న చెన్నంశెట్టి కుమార్ గంగమ్మతల్లి ఊరేగింపు లో స్నేహితులతో కలిసి మేళతాళాలతో చప్పట్లు నడుమ ఎంతో ఆనందంగా సాగుతూ గంగమ్మ తల్లి దగ్గరికి రాగానే ఉన్నట్టుండి అతనికి చాతి నొప్పి రావడంతో తన స్నేహితుల సాయంతో ఆసుపత్రికి తరలించగా చనిపోయినాడు అనే వార్త చెప్పడంతో బంధువులు స్నేహితులు శోకసముద్రంలో మునిగిపోయారు, స్నేహితులు మాట్లాడుతూనీవు మా నుండి భౌతికంగా దూరమైనా నీ జ్ఞాపకాలు మమ్ము వీడలేదు నీ అకాలమరణం మేము మరవలేము నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా దేవున్ని ప్రార్థిస్తూ... అశ్రు నయనాలతో నివాళులర్పించడం జరిగినది అంతేకాకుండా గ్రామ పంచాయితి కార్యాలయ సిబ్బంది కూడా నివాళులర్పించారు.

# అర్జీదారుల సమస్యలను పరిష్కరించిన మంత్రి

మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్‌కు అధిక సంఖ్యలో హాజరైన బాధితులు





**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కు ప్రజలు అధిక సంఖ్యల హాజరై పలు సమస్యలపై అర్జీలు సమర్పించారు. బాధితుల సమస్యలను మంత్రి ఓపికగా విని అక్కడికక్కడే వారి సమస్యలు పరిష్కరించడం జరిగింది. ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా బాధితుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడంతో పలువురు ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# రెడ్డి సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు

**కలికిరి మేజర్ న్యూస్:** రెడ్డి సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి, గౌరవ అధ్యక్షులు లాయర్ రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం దర్శనం అయిన తర్వాత రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించామన్నారు.రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెడ్డి సామాజిక వర్గంలోని పేద ప్రజల పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రెడ్డి కార్పొరేషన్ ను ఏర్పాటు చేసేలా స్వామివారు అనుగ్రహించాలని కోరారు. ఆ విధంగా తమ భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వాలు కుల మతాలకతీతంగా అభివృద్ధి సంక్షేమం అందిస్తుండడంలో ముందుండాలని అన్నారు. అదేవిధంగా అగ్రవర్ణాల జాబితాలో రెడ్లు ప్రథమ స్థానంలో ఉండడం సంతోషించదగ్గ విషయమే అయినా,రెడ్డి కులంలో సైతం నిరుపేదలు ఉన్నారని అన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని రెడ్లు వేలాదిమంది ఉన్నారని ఆవేదన చెందారు. వీరిని ప్రత్యేకంగా గుర్తించి ప్రభుత్వం నిరుపేద రెడ్ల సంక్షేమానికిప్రత్యేకనిధిని రెడ్డి కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేయాలని అన్నారు. రెడ్ల సమస్యను పరిష్కరించడానికి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎల్లవేళలారాష్ట్రవ్యాప్తంగాఅందుబాటులోఉంటామన్నారు.రెడ్ల ఐక్యమత్యంతో వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కార్పొరేషన్‌ఏర్పాటుకుతమవంతునిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి - రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రామాపురం మేజర్ న్యూస్:** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలనిరాష్ట్ర రవాణా, యువజనక్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రామాపురం మండలం, హసనాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో అల్లాను ప్రార్థిస్తూ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్య మన్నారు. మనిషి సత్ప్రవర్తనతో నడవడానికి రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయని ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందిం చడమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. ఆకాంక్షించారు. లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి మాజీ జెడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి సురేందర్ రెడ్డిచంద్రమౌళి హరినాథ్ రెడ్డి సహదేవ రెడ్డి రామాంజనేయ రెడ్డి దేవదర్శన్ రెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరిగ్ కమిటీ సభ్యుడు వెంకటరమణ మైనారిటీ నాయకులు ఖాదర్ భాషా మహమ్మద్ భాష అహ్మద్ అయూబ్ హిదాయతుల్లా పాల్గొన్నారు



# అటవీ ప్రాంతాన్ని కాపాడుకుందాం

అటవీ ప్రాంతంలో కొండకు నిప్పు పెట్టరాదు – ప్రజలకు అవగాహన

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** లంకమల్ల అటవీ ప్రాంతం ఫారెస్ట్ రేంజ్ పరిధి కొండ ప్రాంతాలలో నిప్పు పెట్టడం వన్యప్రాణులకు హాని కలుగుతుందని వన్యప్రాణుల సంరక్షణకై ప్రతి ఒక్కరూ తోడ్పడాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు మండలంలోని గొల్లపల్లి గ్రామం ప్రజలకు బుధవారం రాత్రి లంకమల్ల అటవీ ప్రాంతం ఫారెస్ట్ రేంజ్ కొండ ప్రాంతాలలో నిప్పు పెట్టడం వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించావని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి అన్నారు ఈ సందర్భంగా ఆమె గురువారం తమ కార్యాలయంలో మాట్లాడుతూ ఫారెస్ట్ రేంజ్ అటవీ ప్రాంతంలో కొండకు నిప్పు పెట్టడం వల్ల కొండ పచ్చదనం అంతరించిపోయి వన్యప్రాణులకు హాని కలిగే అవకాశం ఉందని పర్యావరణాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని గ్రామస్తులకు అవగాహన కల్పించి వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని వన్నె ప్రాణులు గ్రామాల్లోకొస్తే మాకు తెలియజేయాలని ఎవరు ఏటువంటి హాని చేయకూడదని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు

## ఉపాధి కార్మికులకు రెండు వందల పనిదినాలు కల్పించాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో గురువారం మైసూరు వారి పల్లి పంచాయతీలో ఉపాధి కూలీలకు జరుగుతున్న పనులను, సిఐటియు జిల్లాఅధ్యక్షులుసిహెచ్‌చంద్రశేఖర్, కూలీలతో కలిసి పని చేసారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే పంచాయతీలో రెండు వేరు వేరు ప్రాంతాల్లో పారం పాండు ట్రెంచ్ కొట్టే పనుల్లో భాగస్వాములయ్యారు. చేసిన పనికి 10 వారాల నుండి కూలి డబ్బులు పడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వారం,కూలి డబ్బులు పడుతున్నా యన్నారు. ఇన్ని రోజుల చేతికే డబ్బులు రాకపోతే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులు నెలరోజులు జీతం పడకపోతే అల్లాడిపో తారని, మూడు నెలలు కూలి అందక పోతేను పరిస్థితి ఎలా ఉంటుందా అర్థం చేసుకోవాలన్నారు. ఆ వచ్చే కూలి కనీసం 2 వందలు 2 యాభై కంటే ఎక్కువ పడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలకు అనుగుణంగా కనీసం రోజు కూలి, 6 వందలు రూపాయలు ఇవ్వాలన్నారు. క్యూబిక్ మీటర్ ఎస్టిమేషన్ ధర పెంచాల న్నారు. వేసవికాలంలో గుంత లోతు రావడం లేదని లేదని బిందెలతోనీళ్లు తెచ్చి తడిపి పని చేయాల్సి వస్తుందని చాలా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గతంలో30% వేసవి అలవెన్స్ ఇచ్చేవారని నేడు అది నిలిపేసారని, ఎండలకు మంచినీళ్లు మజ్జిగ ఓవరాసస్ గాని ఏర్పాటు చేయటం లేదన్నారు. వీటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పలుగు పార గోలెం సొంత డబ్బులతో తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు. నాలుగైదు కిలోమీటర్లు వస్తున్నవారికి ఆటో చార్జి రావడంలేదని ఒకవేళ వేస్తే సోషల్ ఆడిట్లో ఫీల్డ్ అసిస్టెంట్ల నుండి రికవరీ చేస్తున్నారనే భయాందోళనకు గురవుతున్నారు. కనీసం మూడు కిలోమీటర్లకు ఒకొకరుకి పది రూపాయలు లెక్కన చెల్లించాలన్నారు. పని ప్రదేశంలో దెబ్బలు తగిలితేను ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఉపాధి కార్మికునికి ప్రమాద బీమా ఏర్పాటు చేయాలన్నారు. తమకు ఎంత కూలిపడేది ఏమేమి బెనిఫిట్స్ ఇస్తున్నారు తెలుసుకొనేందుకు ప్రతి కార్మికునికి పే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2005లో సిపిఎం పార్టీ వామపక్షాలు ఉద్యమాలతోనే వలసల నివారణ కరువు నివారణ కోసం ఏర్పాటుచేసిన చట్టమన్నారు. అందుకే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, ఉపాధి హామీ నిధులు విడుదల చేయడం నిర్లక్ష్యంగా జాప్యం చేస్తుందని విమర్శించారు. నిధులు రాబట్టడంలో కూటమి నాయకులు రాజీ పడుతున్నారన్నారు. పైసమస్యలు పరిష్కారానికి ఈ చట్టాన్ని కాపాడుకోవడానికి ఐక్యంగా సిఐటియు ఆధ్వర్యంలో పోరాడే సాధించుకోవాలని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.

## రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రంజాన్ తోఫా పంపిణీ



- కార్యక్రమానికి హాజరైన ఓర్సు వీరభాస్కర్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని (ఆంధ్రప్రదేశ్) బిసి సంక్షేమ సంఘం చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం పేద ముస్లింలకు రంజాన్ తోపా కింద నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ముస్లింలకు అతి పవిత్రమైన మాసం రంజాన్. నెలవంక చూసినప్పటి నుంచి ప్రారంభమయ్యే ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపడతారు. సూర్యాస్తమయం తర్వాత దీక్షను విరమించి భుజిస్తారు. ఈ సందర్భంగా వారు ఖీర్ (పాయసం), బిరియానీ మామిడితో స్వీట్లులి తదితరాలు చేసుకుని భుజిస్తారు. మన రాష్ట్ర వ్యాప్తంగానే ఉపవాసాలు సమయంలో మహమ్మదీయులు ఇచ్చే విందునే రంజాన్ విందు అని పిలుస్తారు. రంజాన్ పండుగ నాడు ఇచ్చే విందుకు,రంజాన్ మాసంలో ఇచ్చే విందుకు మధ్య చాలా తేడాలు ఉన్నాయంటారు ముస్లిం సోదరులు. రంజాన్ నెల చివరి పది రోజుల్లో పవిత్ర గ్రంథం ఖురాన్ భూమికి చేరిందని తెలుగు,ముస్లింలు ప్రజలందరి నమ్మకం. ఉపవాసదీక్ష పాటించేవారు అబద్ధం ఆడకుండా, పరనిందకు పాల్పడకుండా గడపడంతో పాటూ,శారీరక,మానసిక వాంఛలకు దూరంగా ,నిగ్రహంతో వుంటూ ఆసాంతం దైవచింతనతో గడుపుతూ వుంటారు. ఈ ఉపవాస దీక్ష లక్ష్యం మనిషిలో దైవభీతి,దేవుడిపట్ల నమ్మకం మొదలైన మహత్తరమైన సుగుణాలను పెం పొందింప జేయడమేనన్నారు. దీనినిఖురాన్‘తఖ్వా’అనిఅంటుందన్నారు. ఈకార్యక్రమంలోని (ఆంధ్రప్రదేశ్) బిసి సంక్షేమ సంఘం చేనేత అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రమేష్ నాయుడు,షేక్ జాన్,శీనప్ప రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము షాది ఖానా





**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కొత్త ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తూ ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పైన వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అన్న అపవాదు వస్తున్నది ఆరోగ్య కేంద్రం పూర్తయి దాదాపు నెలల గడుస్తూ ఉన్నప్పటికీ కారణం ఏంటో తెలియదు కానీ ప్రారంభించడం మాత్రం ఆలస్యం అవుతుంది పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వర్షం వచ్చిందంటే మొత్తం కూడా కారడం వలన అలాగే విద్యుత్ వైర్లు సరిగా లేకపోవడం అనేక అసౌకర్యాలతో అక్కడ వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్న మాట చెప్పాల్సిన అవసరం లేదు వైద్య సిబ్బంది మాటలలో తమకు నూతన ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి అక్కడ విధులు నిర్వహించుకునే విధంగా ప్రయత్నం చేయాలని అందుకు రాజకీయ పెద్దలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించే దానికి చర్యలు చేపట్టాలని వారు కోరారు బాలింతలు ప్రెగ్నెన్సీ గల స్త్రీలు అక్కడికి ఎక్కువగా వస్తూ ఉంటారు ఏదైనా చిన్నపాటి ఆపరేషన్ చేయాలన్న అక్కడ భవనము పెచ్చులు ఊడిపోయి కనిపిస్తూ ఉంటుంది తక్షణమే ఈ సమస్యపై దృష్టి సారించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించవలసిందిగా ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు అలాగే లక్షల రూపాయలు వెచ్చించి ముస్లింలకు షాదీఖానా గత తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసి ప్రస్తుతం పూర్తి అయినప్పటికీ ఆ భవన ప్రారంభానికి కూడా ఆలస్యం జరగడం ఏదైనా కార్యక్రమాలు చేసుకోవాలంటే వారికి సరైన ప్రదేశము లేక ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే షాదీఖానా ప్రారంభానికి కూడా చర్యలు తీసుకోవాలి ప్రారంభించడానికి ఇంకా ఎన్ని రోజులు పడుతుందో అర్థం కాని పరిస్థితిలో ప్రజలు ఎదురు చూస్తున్నారుతొందరగా భవనంప్రారంభించాలని వాళ్లు కోరుకుంటున్నారు

# ప్రతి ఒక్కరూ విరివిగా టిడిపి సభ్యత్వం పొందాలి

రాష్ట్రంలో ఏ ప్రాంతీయ పార్టీకి దక్కని గౌరవం టిడిపికి దక్కింది - రాయచోటి నియోజకవర్గంలో 65 వేల పైచిలుకు టిడిపి సభ్యత్వ నమోదు - రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ విరివిగా టిడిపి సభ్యత్వ నమోదు పొందాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి సభ్యత్వం పొందిన సభ్యులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూరాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలోని ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వ నమోదు పొందాలన్నారు. రాయచోటి నియోజకవర్గంలో ఇప్పటికే 65 వేల మంది పైచిలుకు సభ్యులు టిడిపి సభ్యత్వం పొందడం జరిగిందన్నారు. సభ్యత్వం పొందిన వారందరికీ ఇంటింటికి వెళ్లి వారికి కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక బాధ్యతగా తీసుకొని ఎప్పుడు ఎక్కడ లేని విధంగా సభ్యత్వాలు చేయించి కార్యకర్తల యొక్క భవిష్యత్తుకు పునాదులు వేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించి ఏ ప్రాంతీయ పార్టీకి దక్కని గౌరవం టిడిపికి దక్కిందన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని రాష్ట్రంలోని యువతీ, యువకులు ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు పొంది మరింత లబ్ది పొందా లన్నారు. రాబోయే





రోజులలో ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలన్నారు. టిడిపి సభ్యత్వం పొందడం వల్ల వచ్చే ఉపయోగాలు : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పొందడం వల్ల 5 లక్షల వరకు ప్రమాద బీమా వస్తుందన్నారు. కార్యకర్తల కుటుంబాలలోని విద్యార్థుల చదువులకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. కార్యకర్త లేదా వారి కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైతే అటువంటి వారి చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఇంకా మరెన్నో ఉపయోగాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ తప్పకుండా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందాలని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.